
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
కడప
జిల్లా వార్తలు
5
ఆదివారం 3 మార్చి 2024



వైసీపీ మైండ్ గేమ్



- మీ ఊరిలో ఏ పార్టీ గెలుస్తుంది
- టీడీపీకి ఎందుకు ఓటేస్తారు
- జగనన్న అన్ని పనులు చేశారు కదా..
- వచ్చే ఎన్నికల్లో జగనన్నకే ఓటేయండి
- సర్వేల పేరిట ఓటర్లకు ఫోను చేస్తున్న వైనం

(కడప - ఆంధ్రజ్యోతి): అబద్ధాలు, దౌర్జన్యాలు, తప్పుడు ఆరోపణలు, మార్ఫింగ్, మేనిఫేస్టోతో జనాన్ని మాయ చేస్తూ వైసీపీ శిబిరం జనాలను మభ్యపెడుతోందనే విమర్శలున్నాయి. జగన్ బటన్ నొక్కుడుతోనే జనాల జీవన స్థితిగతులు మారిపోయాయని కలరింగ్ ఇచ్చుకుంటారు. ఇలా ప్రతీదాంట్లోనూ వైసీపీ మార్కు చూపిస్తూ జనాలకు టోపీ పెడుతూ ఇన్నాళ్లు వస్తుందంటున్నారు. అయితే జగన్ పాలనలో అభివృద్ధి నిల్, రాజకీయ ప్రత్యర్థులపై కక్ష సాధింపు చర్యలు, భూకబ్జాలు, ప్రశ్నిస్తే దాడులు. పెరిగిన కరెంటు చార్జీలు, బస్‌చార్జీలు, మద్యం ధరలు ఇలా అన్నింటా బాదుడే బాదుడే. ఆ వర్గం ఈ వర్గమంటూ కాకుండా అన్నివర్గాల్లో జగన్ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఉంది. సంక్షేమ పథకాలు ఇస్తున్నామని ఘనంగా చెప్పినా 10 రూపాయలు ఇచ్చి వంద లాక్కునే విధంగా సంక్షేమం ఉంది. ఇది జనాలకు బాగా అర్థమైనట్లుంది. జగన్ మాయ సంక్షేమం జనాలకు తెలిసినట్లు జగన్ అండ్ కో కూడా అర్థమైపోయింది అందుకే వచ్చే ఎన్నికల్లో గెలిచేందుకు టీడీపీ సానుభూతి పరులకు చెందిన ఓట్లను, తటస్థుల ఓట్లను తొలగించడంతో పాటు ఒకే కుటుంబంలో ఉన్న ఓట్లను వివిధ రకాల బూత్‌లకు జంపింగ్ చేసి వ్యతిరేకులు అందరూ ఓటు వేసే విధంగా లేకుండా ప్లాన్ చేశారంటారు. ఇక ఎన్నికలకు టైం దగ్గరపడుతుండడంతో సర్వే పేరిట కొత్త డ్రామాకు తెరలేపినట్లు చెబుతున్నారు.

వైసీపీ కోసం పనిచేసే ఐ ప్యాక్‌తో పాటు జగన్ మీడియా, ఇంటెలిజెన్సీ, పలు జాతీయ స్థాయి మీడియా సర్వేలో వచ్చే ఎన్నికల్లో టీడీపీ - జనసేన కూటమి అధికారంలోకి వస్తున్నట్లు ఫలితాలు వెల్లడయ్యాయి. ఇక బెట్టింగ్ యాప్‌లలో కూడా ఏపీలో టీడీపీదే విజయమని పందేలు జరుగుతున్నాయి. దీంతో సర్వేలతో జగన్ శిబిరానికి కూసాలు కదిలాయంటారు. ఇప్పటి దాకా అబద్ధాలు, మార్ఫింగ్ వీడియోలు, వార్తలతో జనాలను కన్‌ఫ్యూజ్‌లో పెట్టిన జగన్ అండ్‌కో ఇప్పుడు ఎన్నికల వేళ సర్వే అంటూ కొత్త నాటకానికి తెరలేపారన్న విమర్శ ఉంది.


జగన్ సొంత జిల్లాలో గత 2019 ఎన్నికల్లో 10 అసెంబ్లీ, రెండు పార్లమెంటు స్థానాలు గెలుచుకుంది. 2014లో 9 అసెంబ్లీస్థానాలు కైవసం చేసుకుంది. అయితే జగన్ సీఎం అయితే కడప జిల్లా రూపురేఖలు మారిపోతాయని జిల్లావాసులు భావించారు. పెండింగు ప్రాజెక్టులు చిరకాలవాంఛ అయిన ఉక్కు పరిశ్రమ, ఇతర పరిశ్రమలు అభివృద్ధి జరుగుతుందని ఆశించారు. అయితే జనం ఆశలను జగన్ రీచ్ కాలేకపోయారు. సరే కొత్తగా సీఎం అయ్యాడు... అన్నీ మన జిల్లాకు ఇస్తే పొరుగు జిల్లాలవారు ఏమనుకుంటారేమో సర్దుకుపోదామనుకుంటే, జగన్ అండ్ కో నేతలు చేసిన భూకబ్జాలు, దౌర్జన్యాలు జనాలకు కంటి మీద కునుకు లేకుండా చేశాయి. గతంలో కేవలం ప్రభుత్వ భూములు, ఖాళీ స్థలాలు ఆక్రమించుకునేవారు. అయితే జగన్ సీఎం అయిన తరువాత వాగులు, వంకలు, స్మశానాలతో పాటు విలువైన ప్రైవేటు స్థలాలు కూడా కొన్ని చోట్ల కబ్జాలు చేయడం జనాలను భయాందోళనకు గురి చేసిందంటారు. అక్కడ ఇక్కడ కాదు ప్రతి చోటా కోట్లాది రూపాయలు విలువ చేసే ప్రైవేటు స్థలాలను కాజేసినట్లు విమర్శ ఉంది. కడప, ప్రొద్దుటూరు, పులివెందుల, మైదుకూరు, పోరుమామిళ్ల, కమలాపురం, జమ్మలమడుగు ఇలా అన్ని చోట్ల ప్రైవేటు ఆస్తులు లాక్కున్నారు. ఇక బద్వేలులో అయితే డీకేటి స్థలాలను బద్వేలుకు చెందిన ఓ ప్రజాప్రతినిధి అనుచరులు నకిలీలు సృష్టించి కాజేశారు. ఇది సామాన్య జనానికి కంటి మీద కునుకు లేకుండా చేసింది. మళ్లీ వైసీపీ వస్తే ఇళ్లు కూడా లాక్కుంటారనే భయం వారిలో ఉంది. దీంతో జిల్లాలో టీడీపీ బలపడుతూ వస్తోంది. దీన్ని గమనించిన జగన్ అండ్ కో సొంత జిల్లాలో టీడీపీ గెలిస్తే వైసీపీకి తీవ్ర డ్యామేజీ అవుతుందంటూ



రకరకాల ఎత్తులు పై ఎత్తులు వేస్తున్నట్లు చెబుతారు.

సర్వే పేరిట బురిడీ

జనాన్ని మాయ చేయడంలో వైసీపీ బ్రాండ్ అంబాసిడర్ అని ప్రతిపక్షాలు ఆరోపిస్తుంటాయి. అందుకు తగ్గట్లుగానే రకరకాల కుయుక్తులతో జనం మైండ్‌ను డైవర్ట్ చేయడంలో జగన్ పార్టీ ఉందంటారు. ఇప్పుడు సర్వే పేరిట నేరుగా ఓటర్లకు ఫోను చేస్తున్నారు. వలంటీర్ల వ్యవస్థ ద్వారా ప్రతి ఇంటి గుట్టును జగన్ సర్కారు తన గుప్పిట్లో పెట్టుకుంది. ఇంట్లో ఎవరెవరుంటారు. వారి ఫోను నెంబర్లు, వారి ఆస్తులు, వారు వేసుకునే బట్టలు, భార్యాభర్తలు, పిల్లలు, అత్తమామల మధ్య గొడవలు ఇలా సమస్త సమాచారం, వారి పరిస్థితిని సేకరించిందని చెబుతారు. సర్వే పేరిట జనాలకు ఫోను చేస్తున్నారు. మేం ఓ మీడియాకు చెందినవారం ఏపీలో ఎన్నికలు జరుగుతున్నాయి కదా... అంటూ కడపలోని పాత రిమ్స్‌కు చెందిన ఓ యువకునికి ఫోను చేశారు. సార్ మీది కడపనే కదా, మేం పలానా మీడియా నుంచి ఫోను చేస్తున్నాం, కడపలో ఎవరికి ఓటు వేస్తారు అని అడాగ్గా... నేనా టీడీపీ అభ్యర్థి మాధవీరెడ్డికి వేస్తా అనగానే ఎందుకు సార్ జగనన్నకు ఓటు వేయరా అనగా, ఎందుకమ్మా డిప్యూటీ సీఎం అంజద్‌బాషాకు ఒకసారి ఓటువేశాం, కడపను కబ్జా చేసి దోచుకున్నారు. ఈ సారి ఓటు వేసి గెలిపిస్తే మా ఇళ్లు కూడా ఉండదు, వైసీపీ నాయకుల దౌర్జన్యాలు, వారి మాటలు హిందు మతాన్నే కించపరిచే విధంగా ఉన్నాయి. ఈ సారి మళ్లీ ఓటు వేస్తే మా ఇళ్లే లాక్కుంటారు. సార్ జగనన్న అన్నీ చేస్తున్నారు కదా.. ఏం చేశాడమ్మా ఏవో పథకాలు ఇచ్చారు. చెత్తపన్ను, ఆస్తి పన్ను పేరిట బాదేశారు. వర్షాకాలం, చలికాలంలో 300, 400 వచ్చే కరెంటు బిల్లు వెయ్యి వచ్చింది.. ఎందుకు తల్లీ ఆ.. ఆ కాలర్ జగన్‌కు ఓటు వేయాలని కన్విన్స్ చేసినా కూడా పట్టించుకోలేదు. ఇలా జిల్లాలోని ప్రతి చోటా సర్వే పేరిట ఫోన్లు చేయడం, జగన్ పార్టీ గెలుస్తుంది.. వచ్చే ఎన్నికల్లో మళ్లీ జగనే వస్తాడు, మీరు కూడా ఆయనకు ఓటు వేయండి అంటూ మళ్లీ జగన్ వస్తాడని జనాలకు భ్రమ కల్పించేటట్లు ఫోన్లు చేయడం చర్చనీయాంశంగా మారింది.



ప్రతి ఏడాది పరవళ్లు తొక్కుతూ ప్రవహించే కుందూ నది ఈ ఏడాది నీటి ప్రవాహం లేక ఎండిపోయింది. దీంతో నది తీరం వెంబడి సాగు చేసిన పంటలకు సాగునీరు అందక ఎండిపోతున్నాయి. కుందూనది తీరం వెంబడి సుమారు అయిదు వేల ఎకరాల్లో పంటలు సాగు చేశారు. నదిలోని నీరే ఈ పైర్లకు ప్రధాన జలవనరు. ప్రస్తుతం నదిలో నీరు లేకపోవడంతో సాగునీటికోసం రైతులు ముప్పుతిప్పలు పడుతున్నారు.



నీరు లేని కుందూ నది


ఎడారిలా.. కుందూ

- నీటి ప్రవాహం లేక ఎండిపోయిన నది
- నదీ తీరం వెంబడి దెబ్బతిన్న పంటలు
- ఆందోళనలో రైతులు

చాపాడు, మార్చి 2: ఈ ఏడాది రబీ సీజన్‌లో నెల రోజుల క్రితం అన్నవరం, మడూరు, నక్కలదిన్నె, నాగులపల్లె, ఖాదర్‌పల్లె, చాపాడు, సీతారామపురం, చిన్నగురవలూరు, మరికొన్ని గ్రామాల పరిధిలో వరి, మినుము, పసుపు, వేరుశనగ, నువ్వులు వంటి పంటలను రైతులు సాగు చేశారు. నదిలో నీటి ప్రవాహం లేకపోవడంతో.. నదిలో ఉన్న గుంతల్లోని నీటిని డీజిల్ ఇంజన్లు, విద్యుత్ మోటార్ల ద్వారా తోడుతున్నారు. గత పది రోజుల నుంచి నదిలో నీరు లభ్యం కావడం లేదని.. ప్రస్తుతం వ్యవసాయ ఫిల్టర్ల ద్వారా అరకొరగా వస్తున్న నీటితో పంటలకు నీటి తడులు అందిస్తున్నామని చెబుతున్నారు. అసలే వేసవి కాలం కావడంతో పైర్లన్నీ వాడుముఖం పట్టాయి. వరి పైరు సాగు చేసిన భూమి నెర్రెలు చీలింది. పసుపు కోత దశకు చేరుకుంది. ఈ దశలో సాగునీరు అందకపోవడంతో వాడిపోతోంది. దీంతో పైర్లు చేతికి వస్తాయోరావోనని రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు.

ఒక్కో రైతు పంటల సాగుకు ఎకరాకు రూ.10 వేలు నుంచి సుమారు రూ.లక్ష వరకు పెట్టుబడి పెట్టినట్లు చెబుతున్నారు. పెట్టిన పెట్టుబడి అయినా వస్తుందో రాదో అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత నాలుగేళ్ల నుంచి కుందూ నదికి మార్చి చివరి వరకు సాగు నీరు వచ్చేదని.. ఈ ఏడాది మాత్రం పై తట్టు ప్రాంతాల నుంచి నదిలోకి రాకపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడిందని రైతులు చెబుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కుందూ నదికి సాగునీరు విడుదల చేసి పంటలను కాపాడాలని రైతులు కోరుతున్నారు.


మినుము ఎండిపోతోంది..



అయిదు ఎకరాల్లో మినుము పైరు, ఒక ఎకరాలో వేరుశనగ సాగు చేశాను. మినుము పంటకు నీరు లేక ఎండిపోతోంది. ప్రతి ఏడాది కుందూ నదిలో ఉండే నీటితోనే పంటలు సాగు చేస్తున్నాము. కానీ ఇప్పుడు నది నీరు లేక ఎండిపోయింది. వ్యవసాయ ఫిల్టర్లలో అరకొరగా నీళ్లు వస్తున్నాయి. అవి చాలడం లేదు. పైర్లు సాగు చేసేందుకు రూ.లక్ష ఖర్చు చేశాం. నదికి నీళ్లు రాకపోతే పూర్తిగా పంటను వదిలేయాల్సిందే.

- జయరామిరెడ్డి, రైతు, సీతారామపురం గ్రామం

కౌలుకు భూమి చేసుకుంటున్నాను..



ఆరు ఎకరాల భూమిని కౌలుకు చేసుకుంటున్నాను. మూడు ఎకరాల్లో నువ్వులు, ఒకటిన్నర ఎకరాల్లో పసుపు సాగు చేశాను. సుమారు రెండున్నర లక్ష రూపాయలు పెట్టుబడిపెట్టాను. పసుపు కోత దశకు వచ్చింది. కుందూ నదిలో నీరు లేకపోవడంతో పైర్లు వాడుముఖం పట్టాయి. కుందూ నదిలోని నీటితోనే పైర్లు సాగు చేస్తున్నాం. ప్రభుత్వం నదిలోకి నీటిని వదలాలి.

- శ్రీనివాసులు, రైతు, సీతారామపురం గ్రామం



ఎండుతున్న పసుపు పైరు

లక్ష్యం మేరకు అభివృద్ధి పనులు : కలెక్టర్

కడప(కలెక్టరేట్), మార్చి 2: త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లతో పాటు ప్రభుత్వ లక్ష్యం మేరకు అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని కలెక్టర్ విజయరామరాజు పేర్కొన్నారు. శనివారం విజయవాడ సీఎస్ క్యాంపు కార్యాలయం నుంచి రెవెన్యూ, రీసర్వే, మూడోదశ ఇనామ్ అండ్ అసైన్డ్ భూములు, ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్లు, తాగునీరు, పరిశ్రమలు, ఎంఎస్ఎంఈ క్లస్టర్లకు భూమి కేటాయింపు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కేఎస్ జవహర్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. సమావేశానికి కడప కలెక్టరేట్ బోర్డు హాలు నుంచి కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ గణేష్‌కుమార్, డీఆర్వో గంగాధర్ గౌడ్, డిప్యూటీ కలెక్టర్ ప్రత్యూషలు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని కలెక్టర్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వివరించారు. రానున్న ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. ప్రభుత్వ లక్ష్యం మేరకు అభివృద్ధి, సంక్షేమ పథకాలను సమర్థవతంగా అమలు చేస్తున్నామని వివరించారు. ఆదివారం పల్స్‌పోలియో కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని, వేసవిలో తాగునీటి కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు ప్రభుత్వం, పరిశ్రమలశాఖ ఎస్ఎంఎస్ఈ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సంయుక్తంగా మార్చి 1 నుంచి 20 వరకు నిర్వహిస్తున్న ఎంఎస్ఎంఈల సర్వేకి సంబంధించి పోస్టరును కలెక్టర్ విజయరామరాజు సంబంధిత అధికారులతో కలసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు సుధాకర్‌రెడ్డి, యదుభూషణ్ రెడ్డి, డాక్టర్ నాగరాజు, శ్రీనివాసమూర్తి, జీఎం జయలక్ష్మి, సంబంధితశాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మహాశివరాత్రికి 276 ప్రత్యేక బస్సులు

- ఆర్టీసీ కడప రీజనల్ మేనేజరు గోపాల్‌రెడ్డి

కడప (మారుతీనగర్), మార్చి 2: మహాశివరాత్రికి 276 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినట్లు ఆర్టీసీ కడప రీజనల్ మేనేజరు గోపాల్‌రెడ్డి తెలిపారు. ఆర్టీసీ కడప రీజనల్ కార్యాలయంలో సన్నాహక సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. సమావేశానికి సీఎంఈ, ఆరు డిపోల మేనేజర్లు, ట్రాఫిక్ సూపర్‌వైజర్లు, మెకానికల్ సూపర్‌వైజర్లు పాల్గొని మహాశివరాత్రి ఉత్సవాలకు చేయాల్సిన ఏర్పాట్లపై చర్చించారు. కడప నుంచి పొలతలకు 80 బస్సులు, నిత్యపూజకోనకు 35 బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే పులివెందుల నుంచి పొలతలకు 30 బస్సులు, భానుకోటకు 5 బస్సులు, బద్వేలు నుంచి లంకమలకు 25, బి.మఠంకు 5, మల్లెంకొండకు 5, పోరుమామిళ్ల ఎస్ఎస్ మఠంకు 5 బస్సులు నడుపుతున్నట్లు తెలిపారు. మైదుకూరు నుంచి లంకమలకు 15, జ్యోతికి 5, పోరుమామిళ్ల నుంచి జ్యోతికి 5, బి.మఠంకు 15, ప్రొద్దుటూరు నుంచి పొలతలకు 15, సంగమేశ్వర దేవాలయాలకు 4, అల్లాడుపల్లె దేవాలయాలకు 10, కన్యతీర్థం 6 బస్సులు నడపనున్నట్లు తెలిపారు. జమ్మలమడుగు నుంచి అగస్త్యేశ్వరకోనకు 8 బస్సులు, కన్య తీర్థంకు 2 బస్సులు నడపనున్నట్లు తెలిపారు. అలాగే 11న జరిగే గంగమ్మజాతరకు కడప నుంచి 30 బస్సులు, పులివెందుల నుంచి 30 బస్సులు నడపడం జరుగుతుందన్నారు. 24న పౌర్ణమినాడు తిరువణ్ణామలై అరుణాచల గిరి ప్రదక్షిణకు వెళ్లే భక్తుల కోసం కడప, ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, బద్వేలు, మైదుకూరు డిపోల నుంచి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నిబద్ధతతో పది పరీక్షలు నిర్వహించాలి

- జిల్లా పరీక్షల అబ్జర్వర్ ఎంవీ క్రిష్ణారెడ్డి



మాట్లాడుతున్న అబ్జర్వర్ ఎంవీ క్రిష్ణారెడ్డి

కడప (ఎర్రముక్కపల్లె), మార్చి 2: పదో తరగతి పబ్లిక్ పరీక్షలను నిబద్ధతతో నిర్వహించాలని జిల్లా పరీక్షల అబ్జర్వర్ ఎంవీ క్రిష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. శనివారం జిల్లా పరిషత్ సమావేశ హాలులో డీఈవో అనురాధ అధ్యక్షతన ఎస్ఎస్‌సీ పరీక్షలకు సంబంధించి చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంటు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని, ఈ సంవత్సరం కూడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు చోటు లేకుండా చీఫ్, డిపార్ట్‌మెంటు అధికారులు నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగే విధంగా చూడాలన్నారు. డీఈవో అనురాధ మాట్లాడుతూ చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంటు అధికారులు సమన్వయంతో పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. ఇన్విజిలేటర్లు, నాన్ టీచింగ్ సిబ్బంది నిబంధనలకు అనుగుణంగా పరీక్ష కేంద్రాల్లో వ్యవహరించే విధంగా చూడాలని ఆదేశించారు. అనంతరం పీపీటీ ద్వారా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉప విద్యాధికారి రాజగోపాల్‌రెడ్డి, కడప ఎంఈవో పాలెం నారాయణ, డీసీఈబీ సెక్రటరీ శంకరయ్యతో పాటు జిల్లాలోని ఎంఈవోలు, డీఈవో కార్యాలయ సూపరింటెండెంట్ బాదుల్లా, పరీక్షల విభాగం సీనియర్ అసిస్టెంటు రమేష్ పాల్గొన్నారు.

వివేకా హత్య కేసులో జగన్‌రెడ్డి పాత్రపై విచారణ జరగాలి

- టీడీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి

కడప (ఎర్రముక్కపల్లె), మార్చి 2: వివేకానందరెడ్డి హత్య కేసులో జగన్ పాత్రపై విచారణ జరపాలని టీడీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, కడప నియోజవర్గ అభ్యర్థి ఆర్.మాధవీరెడ్డిలు సంయుక్త ప్రకటనలో డిమాండ్ చేశారు. రాజకీయ లబ్ధి కోసం వివేకానందరెడ్డిని జగన్ ముఠానే హతమార్చిందన్నారు. గొడ్డలి పోటుతోనే బాబాయి చనిపోయాడని జగన్‌రెడ్డి అంత ఖచ్చితంగా అప్పుడు ఎలా చెప్పాడని ప్రశ్నించారు. సీబీఐ విచారణ పిటిషన్ వేస్తానని సునీతమ్మ అంటే జగన్ ఎందుకు ఆపారన్నారు. మొదట సీబీఐ విచారణ కోరిన జగన్‌రెడ్డి తరువాత వద్దు అనడంలో ఆంతర్యమేమిటో ప్రజలకు చెప్పాలన్నారు. సీఎం అయిన తరువాత జగన్‌రెడ్డి సీబీఐ విచారణను ఎందుకు వెనక్కు తీసుకున్నారో చెప్పాలన్నారు. బాబాయిని చంపిన అబ్బాయిని జగన్‌రెడ్డి రక్షించడం వెనుక మతలబు ఏంటన్నారు. వివేకా ఎలా చనిపోయారో జగన్‌కు తెలుసని, ఎందుకు దాచాలనుకుంటున్నారో ప్రజలకు వివరించాలన్నారు. జగన్‌రెడ్డి సీఎం కాగానే కేసు విచారణలో పురోగతి ఆగిపోయిన విషయం గుర్తు చేశారు. తన తండ్రికి న్యాయం చేయాలని కూతురు పోరాడుతుంటే తమ్ముడిని సీబీఐ అరెస్టు చేయకుండా జగన్ అడ్డుపడ్డాడని ఆరోపించారు. హై ప్రొఫైల్ కేసులో కూడా ఇంత జాప్యానికి జగన్‌రెడ్డే కారణమని సునీత చెప్పినట్లు తెలిపారు. కర్నూలులో అవినాష్‌ను అరెస్టు చేయడానికి వస్తే ఉద్రిక్తత వాతావరణం సృష్టించింది వైసీపీ నేతలే అన్నారు. ముఖ్యమంత్రిగా కొనసాగేందుకు జగన్‌కు కనీస అర్హత కూడా లేదన్నారు. ఆడబిడ్డకు న్యాయం చేయలేని ముఖ్యమంత్రి రాష్ట్రంలో ఉన్న అక్క చెల్లెమ్మలకు ఏం న్యాయం చేస్తారని ప్రశ్నించారు. సునీతమ్మ చేస్తున్న న్యాయ పోరాటంలో ఆమెకు టీడీపీ అండగా ఉంటుందన్నారు. వివేకాను క్రూరంగా గొడ్డలితో నరికి చంపిన నరహంతకులకు శిక్ష పడకపోతే పౌరుని మాన ప్రాణాలకు కూడా రక్షణ ఉండదని తెలిపారు.

ఇంటర్ పరీక్షల్లో 95 శాతం హాజరు

కడప (ఎడ్యుకేషన్), మార్చి 2: ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 95 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. శనివారం ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు తెలుగు, సంస్కృతం, హిందీ ఉర్దూ పరీక్షలు జరిగాయి. ఈ పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా 14341 మంది హాజరుకావాల్సి ఉండగా 13683 మంది (95శాతం) హాజరయ్యారు. 658 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. వీరిలో జనరల్ విద్యార్థులు 13281కి గాను 12682 మంది హాజరు కాగా.. 599 మంది గైర్హాజరయ్యారు. అలాగే ఒకేషనల్ విద్యార్థులు 1060 మందికి 1001 మంది హాజరయ్యారు. పరీక్షలను ఆర్ఐవో వెంకటసుబ్బయ్య, అధికారులు పర్యవేక్షించారు.

చుక్క నీరు లేని గంగాదేవిపల్లె చెరువు



డ్యాం ఏర్పాటు చేస్తామన్న ఆరవేటిపల్లె ప్రాంతం ఇదే



మాట ఇచ్చారు.. మడత పెట్టారు

వైసీపీ నాయకులు మాటలతోనే కోటలు, డ్యాంలు కట్టేస్తారు. చెరువులను నీళ్లతోనే నింపేస్తారు. మాటల కోటలతో జనాన్ని ఎన్నిరోజులని మభ్యపెడతారని ప్రజలు బాహాటంగానే విమర్శిస్తున్నారు. సాక్షాత్తు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ముద్దనూరు మండలంలోని ఆరవేటిపల్లె వద్ద డ్యాం కడతామని సీఎం హోదాలో హామీ ఇచ్చారు. గంగాదేవిపల్లె, మంగపట్నం చెరువులకు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీళ్లు నింపుతామని ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ప్రజలకు ఇచ్చారు. వైసీపీ అధికారం చేపట్టి ఐదేళ్లవుతున్నా.. డ్యాం లేదు, లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా చెరువులకు నీరు చేరిందీ లేదు.

- ఆరవేటిపల్లె వద్ద డ్యాం ఏర్పాటు చేస్తామన్న వైఎస్ జగన్
- గంగాదేవిపల్లె, మంగపట్నం చెరువులకు నీరు తెస్తామన్న సుధీర్‌రెడ్డి
- ఏదీ డ్యాం.. ఎక్కడ లిఫ్ట్ ఇరిగేషన్?
- ప్రశ్నిస్తున్న రైతులు

ముద్దనూరు, మార్చి 2: ముద్దనూరు మండలం వ్యవసాయానికి పెట్టింది పేరు. ఉల్లి, మిరప, వరి, శనగ, వేరుశనగ, పత్తి, చీనీ, అరటి తోటలకు ప్రసిద్ధి. గత టీడీపీ ప్రభుత్వంలో ఇక్కడి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి చంద్రబాబునాయుడు గండికోట ప్రాజెక్టు పూర్తిచేసి జమ్మలమడుగు, పులివెందుల నియోజకవర్గ ప్రజలకు సాగునీరు అందించారు. అప్పట్లో గంగాదేవిపల్లె చెరువుకు రూ.25లక్షలతో లిఫ్ట్ ఇరిగేషన్ పనులు కూడా ప్రారంభించారు. 2019లో అసెంబ్లీ ఎన్నికలు రావడంతో ప్రారంభంలోనే పనులు నిలిచిపోయాయి.

తరువాత ఎన్నిల ప్రచారంలో భాగంగా సుధీర్‌రెడ్డి ఆయా గ్రామాల ప్రజలకు చెరువులకు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీరు చేరుస్తాం అని హామీ ఇచ్చారు. అయితే ఇప్పటివరకు ఆ ఊసే ఎత్తలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.

సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి 23 డిసెంబరు 2019లో జమ్మలమడుగు ప్రాంతంలో కడప ఉక్కు కర్మాగారానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా బహిరంగ సభలో మాట్లాడుతూ ముద్దనూరు మండల ఆరవేటిపల్లె వద్ద 25 టీఎంసీల సామర్థ్యంతో డ్యాం నిర్మిస్తామని మాట ఇచ్చారు. ఇప్పటివరకు ఆ ప్రాంతంలో డ్యాం నిర్మాణం కోసం ఒక్క రాయి కూడా వేయలేదు. సీఎం జగన్ మాట ఇచ్చి మడతపెట్టేశారని ఇక్కడి ప్రజలు విమర్శిస్తున్నారు. అసలే వేసవి కాలం.. ఎండలు మండిపోతున్నాయి. డ్యాం నిర్మించి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా చెరువులకు నీరందించి ఉంటే తమ బోరు బావులు ఎండిపోయేవి కాదని, పంటలు బాగుండేవని రైతులు పేర్కొంటున్నారు.



ఎండిపోయిన మంగపట్నం చెరువు

లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు చేయాలి..



గత ఎన్నికల సమయంలో గంగాదేవిపల్లె, మంగపట్నం చెరువులకు లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు చేస్తామని సుధీర్‌రెడ్డి హామీ ఇచ్చారు. తన అవ్వగారి గ్రామం గంగాదేవిపల్లె కావడంతో ప్రత్యేక దృష్టి పెడతామన్నారు. ఎమ్మెల్యే అయ్యారు. ఇంతవరకు చెరువుకు చుక్కనీరు అందించలేదు. బోర్లు ఎండిపోవడంతో వ్యవసాయానికి చాలా ఇబ్బందిగా ఉంది.

- కేశవరెడ్డి, గంగాదేవిపల్లి

వట్టి మాటలు..



సీఎం జగన్మోహనరెడ్డి ఆరవేటిపల్లె ప్రాంతంలో డ్యాం నిర్మిస్తామని బహిరంగంగా మాట ఇస్తే నిజమనుకొన్నాం. రైతుల మీద ఎంతో ప్రేమ ఉందనుకున్నాం. మాట ఇచ్చి నాలుగున్నర సంవత్సరాలు దాటింది. ఒక్క రాయికూడా వేయలేదు. జగనన్న ఇళ్లు కూడా కొంత మందికి ఎక్కడో ఇచ్చారు.

- కత్తెం సన్నోడు, ఆరవేటిపల్లె

వైఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల అభివృద్ధికి కృషి

● యోగివేమన విశ్వవిద్యాలయం వీసీ సుధాకర్


మాట్లాడుతున్న వైవీ యూనివర్సిటీ వీసీ సుధాకర్

ప్రొద్దుటూరు టౌన్, మార్చి 2: యోగివేమన యూనివర్సిటీకి అనుబంధంగా ఉన్న వైఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల అభివృద్ధికి కృషి చేస్తామని ఆ యూనివర్సిటీ వైస్‌చాన్సలర్ చింతా సుధాకర్ తెలిపారు. శనివారం ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగంలో సూపర్ కంప్యూటర్ ఇన్ హ్యాండ్ కరెంట్, ఫ్యూచర్‌టెన్స్ ఇన్ మొబైల్ షాక్ అన్న అంశంపై వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయలసీమలోని వైఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఉత్తమ కళాశాల అని, కళాశాల అభివృద్ధికి, విద్యార్థులకు వసతుల కల్పనకు కృషి చేస్తామన్నారు. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి.నాగరాజు మాట్లాడుతూ విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి ప్రతి విభాగంలో వర్క్‌షాప్‌లు, శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో కళాశాల డీన్ ప్రొఫెసర్ కె.వి.రమణయ్య, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో సమస్యలు ఉండకూడదు

● ట్రైనీ కలెక్టరు భరద్వాజ్


పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ట్రైనీ కలెక్టరు

చెన్నూరు, మార్చి 2 : మండలంలోని 36 పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ కోసం వచ్చే ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉండకూడదని ముఖ్యంగా విద్యుత్, ఫ్యాన్లు, ర్యాంప్‌లు లాంటి ప్రధాన సమస్యలన్నీ కచ్చితంగా పూర్తి చేయాలని ట్రైనీ కలెక్టరు భరద్వాజ్ సూచించారు. మండలంలోని చెన్నూరుతో పాటు మిగిలిన గ్రామ పంచాయతీల్లో ఉన్న పోలింగ్ కేంద్రాలన్నింటినీ శనివారం ట్రైనీ కలెక్టరు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొత్తం 36 కేంద్రాలకు సంబంధించి ఐదు రూట్లు ఏర్పాటు చేశామని, ఏ రూట్‌లో ఎలా ఉండాలి, సిబ్బంది ఎలా వెళ్లాలి, సిబ్బంది విధులు, ఆ రూటు పరిస్థితులన్నింటిని స్థానిక సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రూటుమ్యాప్ తయారు చేసిన మండల కన్వీనరు సోమశేఖర్‌ను పిలిపించి పోలింగ్ కేంద్రాల సరళిని పరిశీలించారు. ఎన్నికలు సమీపిస్తున్న దృష్ట్యా అందులో ఎండాకాలం వస్తుంది కాబట్టి పోలింగ్ కేంద్రాల వద్ద తాగునీటికి, ఓటు వేసేందుకు వచ్చిన ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు పడకూడదన్నారు. అంతేకాక ఆ భవనం కిటికీలు, తలుపులు, చుట్టుపక్కల పరిస్థితులు ఇవన్నీ ఎలాంటి ఇబ్బందికరంగా ఉండకూడదని తెలిపారు. ఆయన వెంట పలువురు రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకూడదు

● మహాశివరాత్రి ఉత్సవాలపై పొలతలలో అధికారుల సమీక్ష



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో మధుసూదన్

పెండ్లిమర్రి, మార్చి 2: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లాలోని ప్రముఖ శైవక్షేత్రమైన పొలతల మల్లికార్జునస్వామి ఆలయంలో ఈనెల 7వ తేదీ నుంచి మూడు రోజుల పాటు మహాశివరాత్రి ఉత్సవాలు జరగనున్నాయి. ఈ ఉత్సవ ఏర్పాట్లపై పొలతల క్షేత్రంలో శనివారం ఆలయ చైర్మన్ అంబటి నాగమల్లారెడ్డి అధ్యక్షతన ఆర్డీవో మధుసూదన్, డీఎస్పీ షరీఫ్ ఆధ్వర్యంలో అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో, డీఎస్పీలు మాట్లాడుతూ శివరాత్రికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లను కట్టుదిట్టం చేయాలన్నారు. తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్ల నిర్వహణ ట్రాఫిక్, క్యూలైన్లు, చలువపందిళ్లను ఏర్పాటు చేయాలని, కోనేర్లను శుభ్రపరచాలని, భక్తులకు వైద్య సౌకర్యాలు కల్పించాలన్నారు. డీఎస్పీ షరీఫ్ మాట్లాడుతూ ఘాట్ రోడ్ల వద్ద పొలతలకు వచ్చే దారి వెంబడి పోలీసుల నిఘా ఉంటుందని, అలాగే ఆలయ పరిసరాలలో సీసీ కెమెరాల నిఘా ఏర్పాటు చేస్తామన్నారు. భక్తులు ఎలాంటి అసౌకర్యానికి గురి కాకుండా స్వామివారిని దర్శించుకుని పూజలు చేసుకునేందుకు అన్ని వసతులు ఏర్పాటు చేయాలని అన్ని శాఖల అధికారులకు తెలియజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ చంద్రశేఖర్ వర్మ, సీఐ నాగరాజు, ఎస్ఐ సునీల్‌కుమార్‌రెడ్డి, ఎంపీడీవో జగన్‌మోహన్‌రెడ్డి, వైద్యాధికారి ప్రసాద్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

మహాశివరాత్రి ఉత్సవాలను జయప్రదం చేయాలి

సిద్దవటం, మార్చి 2: మండలంలోని వంతాటిపల్లె గ్రామ పంచాయతీ పరిధిలో ఈ నెల 7, 8, 9 తేదీలలో నిత్యపూజకోనలో జరగనున్న మహాశివరాత్రి మహోత్సవాలను ఏ ఆటంకం లేకుండా ప్రశాంతంగా జరిగే విధంగా మండల అధికారులు సమన్వయంతో జయప్రదం చేయాలని కడప ఆర్డీవో మధుసూదన్ పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన సిద్దవటం తహసీల్దారు కార్యాలయంలో శనివారం మహా శివరాత్రి మహోత్సవాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ మహాశివరాత్రి మహోత్సవాల్లో నిత్యపూజయ్య స్వామిని దర్శించుకునే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. శివరాత్రి ఉత్సవాల్లో భక్తులకు వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడంతో పాటు మందుల కొరత లేకుండా వైద్య సిబ్బంది చర్యలు చేపట్టాలని సూచించారు. పోలీసు సిబ్బందికి వివిధ డ్యూటీలు ఉన్న కారణంగా కొరత ఉందని పోలీసులకు మద్దతుగా పంచాయతీరాజ్ శాఖ సిద్దవటం, ఒంటిమిట్ట మండలాల నుంచి వలంటీర్లు, సచివాలయ సిబ్బందిని వినియోగించుకోవాలన్నారు. అటవీ ప్రాంతంలో పార్కింగ్ సౌకర్యానికి, రోడ్డుకు ఇరువైపులా జంగిల్ క్లియరెన్స్‌కు అటవీ శాఖ సహకరించాలని రేంజర్ కళావతికి సూచించారు. అలాగే నిత్యపూజకోనలో ఎక్కడ పడితే అక్కడ ప్లాస్టిక్, వ్యర్థ పదార్థాలను వేయకుండా చర్యలు చేపట్టాలన్నారు. కడప డీఎస్పీ షరీఫ్ మాట్లాడుతూ ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా వాహనదారులు సహకరించాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ మురాద్‌షావలి, ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, ఒంటిమిట్ట సీఐ పురుషోత్తంరాజు, రేంజర్ కళావతి, ఎస్ఐ పెద్దఓబన్న, నిత్యపూజ ఆలయ చైర్మన్ కొండారెడ్డి, ఈవోపీఆర్డీ పులిరామ్‌సింగ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేష్, ట్రాన్స్‌కో ఏఈ జయచంద్ర, పంచాయతీరాజ్ ఏఈ సుబ్రమణ్యం, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

అరటి తోటలు దగ్ధం


కాలిపోయిన అరటితోట

కాశినాయన మార్చి 2: విద్యుత్ తీగల నుంచి నిప్పురవ్వలు ఎగసి పడడంతో వెల్దుర్తి గాయత్రి, భాగ్యమ్మ, మరో రైతుకు చెందిన 12 ఎకరాల అరటి తోటలు కాలిపోయినట్లు బాధితులు తెలిపారు. మంటల్లో డ్రిప్ పైపులు, ఇతర పరికరాలు కాలి బూడిదయ్యాయన్నారు. పోరుమామిళ్ల ఫైర్ సిబ్బందికి సమాచారమందించినా వారు వచ్చేలోపే అరటి తోటలు అగ్నికి ఆహుతయ్యాయని, ప్రభుత్వం తమను ఆదుకోవాలని వారు కోరారు.

గోడ పడి వ్యక్తి మృతి

కడప (క్రైం), మార్చి 2 : కడప నగరంలోని సాగర్ కాలనీలో శనివారం గోడ పడి వ్యక్తి మృతి చెందినట్లు రిమ్స్ ఏఎస్ఐ యోగేంద్ర తెలిపారు. ఆయన వివరాల మేరకు... సాగర్ కాలనీకి చెందిన కొమ్మినేని సుదర్శన్ (36) బేల్దారి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. అతనికి సంబంధించి పాత ఇంటి గోడ ఉంది. దానిని జేసీబీతో ఆ ఇంటిని తొలగిస్తుండగా ఒక్కసారిగా గోడ సుదర్శన్‌పై పడడంతో తీవ్ర గాయాలపాలయ్యాడు. చికిత్స కోసం తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు.

రంగనాథస్వామిని దర్శించుకున్న జడ్జిలు


రంగనాథస్వామి సన్నిధిలో జడ్జిలు కవిత, భార్గవి

పులివెందుల టౌన్, మార్చి 2: పులివెందులలోని మధ్య రంగ దేవస్థానంలో వెలసిన రంగనాథస్వామిని కడప సీనియర్ సివిల్ జడ్జి కవిత, జమ్మలమడుగు, పులివెందుల జూనియర్ సివిల్ జడ్జి భార్గవి దర్శించుకున్నారు. వీరికి ఆలయ చైర్మన్ సుధీకర్‌రెడ్డి, ఆలయ ఈవో రమణ స్వాగతం పలికారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జడ్జిలను సంప్రదాయంగా సత్కరించారు.

పతనమైన తమలపాకు ధరలు

● బుట్ట కోత కూలి రూ.100
● మార్కెట్ రేటు రూ.60
● పెట్టుబడి కూడా రాక లబోదిబోమంటున్న రైతులు


సాగులో ఉన్న తమలపాకు తోటలు

ఓబులవారిపల్లె, మార్చి 2: ప్రతి శుభకార్యానికి ఎంతో ముఖ్యమైనది తాంబూలం. విందు భోజనం అనంతరం నోరు పండాలంటే ఆకు, వక్క, నమలాల్సిందే.. ఇంతటి ఘన కీర్తి కలిగిన తమలపాకు పంట బహు వార్షిక పంట. ప్రస్తుత పరిస్థితుల్లో ఒక ఎకరం తమలపాకు పంట సాగు చేయాలంటే రూ.లక్షకు పైబడి ఖర్చు వస్తుంది. ఇది సున్నితమైన పంట. ఎక్కువ నీటి ఎద్దడికి తట్టుకోలేదు, అలాగే పంటకు రోగాలు వచ్చి పూర్తి స్థాయి నష్టం జరిగే అవకాశం కూడా ఉంటుంది. తద్వారా రైతుకు పెట్టిన పెట్టుబడి ఖర్చులు తడిసి మోపడవుతాయి. సాధారణంగా జనవరి నుంచి తమలపాకు సాగు రైతులకు రేట్లు ఆశాజనకంగా ఉండి రైతులకు ఆదాయం సమకూరే సమయం. కానీ సంక్రాంతి నుంచి రేట్లు లేక పూర్తి స్థాయి నష్టాల పాలవుతున్నారు. ఒక బుట్టకు కోత కోస్తే కూలి రూ.100 ఇవ్వాల్సి వస్తోంది. మార్కెట్‌లో బుట్ట మాత్రం రూ.60కే విక్రయించాల్సి వస్తోందని రైతులు లబోదిబోమంటున్నారు.

ఈ తమలపాకు పంట సాగును ఓబులవారిపల్లె, పుల్లంపేట, రైల్వేకోడూరు, రాజంపేట మండల పరిసర ప్రాంతాల్లో ఎక్కువగా సాగు చేస్తారు. వీటిని ప్రధానంగా హైదరాబాదు నగరానికి, తమిళనాడు, బెంగుళూరు, హుబ్లీ, విజయవాడ వంటి ప్రాంతాలకు రైతులే తీసుకెళ్లి అక్కడే ఉన్న వ్యాపారులకు అమ్మకాలు చేపడుతుంటారు. ఎక్కువ భాగం రైతులు హైదరాబాదు మార్కెట్‌పైనే ఆధారపడి సాగు చేస్తుంటారు. రైతులకు హైదరాబాదు వ్యాపారులతో ఐదు దశాబ్దాలకు పైగా లావాదేవీలు జరుగుతున్నాయి. ఈ తమలపాకుల వ్యాపారానికి స్థిరమైన రేటు అంటూ ఉండదు. తమలపాకు సాగును ఏప్రిల్ నుంచి సిద్ధం చేసి అవిశ విత్తనాలను సాగు చేస్తారు. జూన్ నెలలో తమలపాకు విత్తనపు తీగ మొక్కలను నాటి పెంపకం చేస్తారు. అనంతరం రెండు నెలల నుంచి తమలపాకు దిగుబడికి సిద్ధమవుతాయి. సరైన సస్యరక్షణ చర్యలు చేపడుతూ అధిక దిగుబడిని పొందేందుకు రకరకాల పద్ధతులు పాటిస్తారు. సాగుకు ముందు పొలం దుక్కులు, పశువుల ఎరువులు, అవిసె విత్తనాలు, మునగ విత్తనాలు ఏర్పాటు చేసుకోవాలి. అలాగే ప్రస్తుత కాలంలో డ్రిప్ టెక్నాలజీ రావడంతో కాలువల ద్వారా నీటిని పారించే పద్ధతికి స్వస్తి చెప్పారు.

పెట్టుబడి ఖర్చులూ ఎక్కువే..

సాధారణంగా ట్రాక్టర్ దున్నకపు ఖర్చు గంటకు రూ.600- రూ.800 వరకు ఉంటుంది. అవిసె విత్తనాల రేటు సాధారణంగా సేరు రూ.500- రూ.2000 అమ్మిన రోజులు ఉన్నాయి. అలాగే విత్తనపు తీగ రేటు కూడా ఒక్కో సందర్భంలో ఆకాశాన్నంటుతాయి. 6 నుంచి 8 కనుపులు ఉన్న ముదురు తోట తీగలు విత్తనానికి వాడుతారు. 220 తీగలు ఉన్న దాన్ని ఒక కట్ట అంటారు. ఆ కట్ట రేటు రూ.200-1000 వరకు ఉంటుంది. వీటన్నింటినీ అటుంచితే బుట్ట ఆకులు కోయడానికి కోతకూలి రూ.100, అలాగే అదనపు ఖర్చులైన టిఫెన్, భోజనం ఇతరత్రా ఖర్చులు తమలపాకు సాగు రైతు వెచ్చించాల్సి వస్తుంది. అలాగే భూమి ఏర్పాటు చేసిన రైతుకు కౌలుగా సంవత్సరానికి ఒక సెంటుకు రూ.500 చొప్పున సాగును బట్టి చెల్లించాలి. స్తోమతను బట్టి తమలపాకు సాగు రైతు కనీసం 10 సెంట్ల నుంచి రెండు మూడు ఎకరాల వరకు సాగుబడి చేస్తారు. ఇన్ని ఖర్చులు వెచ్చించి లారీల ద్వారా హైదరాబాదు మార్కెట్‌కు తరలిస్తే అక్కడ ఆశాజనకంగా ఉండకపోవడంతో రైతులు నిరుత్సాహం చెందుతున్నారు. ప్రస్తుతం ఉన్న మార్కెట్‌లో రూ.60 కూడా రాకపోవడంతో రూ.వంద కూలీ పెట్టి బుట్టలు కోయించలేక దిగాలు చెందుతున్నారు.

అధిక ఖర్చులతో వేగలేకున్నాం..



నేను కౌలుకు తమలపాకు సాగు చేస్తున్నాను. పిల్లల చదువులు, ఇంటి నిర్మాణం కోసం కొద్దిపాటి ఆదాయం వస్తే సహాయంగా ఉంటుందని 70సెంట్లు సాగు చేస్తున్నాను. బుట్ట రూ.60కు విక్రయిస్తుండడంతో లాభాలు రావడం లేదు. కాబట్టి నేనే సొంతంగా తక్కువ బుట్టలు తెంపుతున్నాను. కనీసం బుట్ట రూ.500 అమ్మితే రైతుకు నష్టం ఉండదు. కోత కూలీనే కాకుండా ఇతరత్రా రేట్లు పెరగడంతో రైతుకు ఇబ్బందులు ఎక్కువవుతున్నాయి. దర్జాగా ఖర్చు పెట్టాల్సిన వాళ్లం. చూసి చూసి ఖర్చులు పెట్టుకోవాల్సి వస్తుంది.

- పాండు రంగనాథ్, ఓబులవారిపల్లె

వ్యాపారులు కట్టడి చేస్తున్నారు..



గతంలో వారానికి మూడు రోజులే హైదరాబాదు మార్కెట్‌కు తమలపాకులు చేరేవి. ప్రస్తుతం ట్రాన్స్‌పోర్ట్ ఈజీ కావడంతో ప్రైవేటు బస్సుల ద్వారా ప్రతిరోజూ హైదరాబాదు మార్కెట్‌కు ఆకులు చేరుతున్నాయి. దీంతో అక్కడ ఉన్న వ్యాపారులు మార్కెట్‌ను కట్టడి చేస్తున్నారు. ఎటు వచ్చి రైతుకు ఇబ్బందులు తప్పడం లేదు.

- కొప్పల నరసింహులు, రైతు, ఓబులవారిపల్లె

ఎన్నికల నిర్వహణకు ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు

స్వేచ్ఛాయుత ఎన్నికల కోసం అన్ని విధాలా సహకరించాలి : కలెక్టర్ అభిషిక్త్ కిశోర్


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ అభిషిక్త్ కిశోర్

రాయచోటి (కలెక్టరేట్), మార్చి 2: జిల్లాలో స్వేచ్ఛాయుత ఎన్నికల నిర్వహణకు ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని, స్వేచ్ఛాయుత ఎన్నికల కోసం అన్ని విధాలా సహకరించాలని కలెక్టర్ అభిషిక్త్‌కిశోర్ రాజకీయ పార్టీల నాయకులను కోరారు. శనివారం రాయచోటి కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాలు, ఎన్నికల నిర్వహణ అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల కోసం అన్ని విధాలా సన్నద్ధంగా ఉన్నామని తెలిపారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు అన్ని కార్యక్రమాలు ప్రణాళికాబద్ధంగా పూర్తి చేస్తున్నామన్నారు. జిల్లాలో ఓటరు చేర్పులు, మార్పులకు, తొలగింపులకు సంబంధించి వచ్చిన దరఖాస్తులన్నింటినీ దాదాపు పరిష్కరించామన్నారు. పెండింగ్ ఉన్న వాటిని వేగంగా పరిష్కరిస్తున్నామని తెలిపారు. ఎపిక్ కార్డుల జనరేషన్‌కు సంబంధించి జిల్లాకు వచ్చిన కార్డులను ఎలాంటి పెండింగ్ లేకుండా పంపిణీ చేస్తామన్నారు. జిల్లాలో అన్ని పోలింగ్‌స్టేషన్‌లలో మౌలిక సదుపాయాలను పూర్తి చేశామన్నారు. పత్రికల్లో వచ్చే ప్రతికూల వార్తలకు సంబంధించి డెత్ ఓటర్లు, డబుల్ ఎంట్రీలు తదితర వాటిని అన్ని పరిష్కరిస్తున్నామని, ఈ మేరకు అందరూ ఆర్‌వోలకు తగిన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీలు అందించిన ఫిర్యాదులకు సంబంధించి ఎలాంటి పెండింగ్ లేకుండా ఫిర్యాదులను పరిష్కరించడం జరుగుతోందని, ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వివిధ మీడియాల్లో వచ్చిన వార్తలపై తీసుకు న్న చర్యల గురించి ఈఆర్‌వోలను అడిగి తెలుసుకున్నారు. వచ్చేవారంలోగా రాజకీయ పార్టీలతో ఎన్నికల అంశంపై వర్క్‌షాప్ నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ వర్క్‌షాపులో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు తప్పనిసరిగా పాల్గొనాలని కోరారు. సమావేశంలో ఆర్డీవోలు రంగస్వామి, మోహన్‌రావు, హరిప్రసాద్, కోడూరు, పీలేరు, తంబళ్లపల్లె ఈఆర్‌వోలు లీలారాణి, రమా, రాఘవేంద్ర, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

కోదండరామున్ని దర్శించుకున్న కంచి పీఠాధిపతి


కోదండరామాలయంలో కంచి పీఠాధిపతి జయేంద్ర సరస్వతి

ఒంటిమిట్ట, మార్చి 2 : ఏకశిలా నగరి కోదండరాముడిని కంచి కామకోటి పీఠాధిపతి జయేంద్ర సరస్వతి స్వామి శనివారం సాయంత్రం దర్శించుకున్నారు. ముందుగా వీరికి టీటీడీ అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. కడప నుంచి తిరుపతికి వెళుతూ మార్గమధ్యంలో స్వామి వారిని దర్శించుకోవాలనే ఉద్దేశ్యంతో కోదండరామాలయానికి వచ్చామన్నారు. సమస్తలోకంలో రాముడు లేని రాజ్యం, రాముడు లేని గ్రామం ఉండదని ప్రతి గ్రామంలో శ్రీరామచంద్రుని ఆదర్శవంతంగా తీసుకుని సమాజంలోని ప్రజలు జీవించాలన్నారు. జీవితంలో కష్టసుఖాలు సహజమని కష్టసుఖాలను రెండింటిని సమానంగా తీసుకుని ముందుకుపోవడమే మానవ జీవితమన్నారు. టీటీడీ అధికారులు, అర్చకులు వీణా రాఘవాచార్యులు, పవన్‌కుమార్, భక్తులు పాల్గొన్నారు.


కిడ్నాప్ కేసులో నిందితుల అరెస్టు

పులివెందుల టౌన్, మార్చి 2: కిడ్నాప్ కేసుకు సంబంధించి ముగ్గురు నిందితులను అరెస్టు చేసినట్లు పులివెందుల అర్బన్ సీఐ శంకర్‌రెడ్డి తెలిపారు. సీఐ తెలిపిన మేరకు కేసు వివరాలు ఇలా ఉన్నాయి. గోకనపల్లె హరివర్ధన్‌రెడ్డి అనే యువకుడు ఉద్యోగం కావాలని లంకపల్లె సాంబయ్య అనే వ్యక్తిని కలువగా అతను హైదరాబాద్‌కు చెందిన కొల్లూరు రాజా, అన్నపూర్ణ రాజాస్వప్నను కలిశారు. హరివర్ధన్‌రెడ్డికి రైల్వేలో టీటీఈ ఉద్యోగం ఇప్పిస్తామని, రూ.14 లక్షలకు ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ డబ్బును ఫిర్యాది అకౌంట్ నుంచి కొల్లూరు రాజాఅన్నపూర్ణ, రాజాస్వప్నకు చెల్లించినట్లు గత ఏడాది జూలైలో ఒక నకిలీ ఉత్తర్వు ఇచ్చి గుంతకల్లుకు వెళ్లమని తెలిపారు. సాంబయ్య, హరివర్ధన్‌రెడ్డిలు గుంతకల్‌కు వెళ్లి విచారించుకోగా అది నకిలీ ఉత్తర్వు అని మోసపోయినట్లు తెలుసుకుని ఆ డబ్బును తిరిగి కట్టమని డబ్బులు తీసుకున్న వారిపై ఒత్తిడి చేశారు. దీంతో ఈ ఏడాది జనవరి 21న సాంబయ్యను అక్కులుగారి విజయకుమార్‌రెడ్డి, హరివర్ధన్‌రెడ్డిలు ఫోన్ చేసి హైదరాబాద్‌కు రమ్మని తెలుపగా 22వ తేదీ ఆయన హైదరాబాద్‌లోని ఎర్రమంజిల్‌లోని మాల్ వద్దకు వెళ్లాడు. అక్కడ పులివెందులకు చెందిన విజయకుమార్‌రెడ్డి, నల్లబొమ్మల వెంకటరమణారెడ్డి అలియాస్ వెంకటరెడ్డి సాంబయ్యను బెదిరించి 14 లక్షల రూపాయలు డబ్బు కట్టాలని బలవంతం చేశారు. తర్వాత రాజా స్వప్న అక్కడకు రాగా సాంబయ్య ఆమె ముందు డబ్బుతో నాకు ఎటువంటి సంబంధం అని వాదించగా వెంటనే విజయ్‌కుమార్‌రెడ్డి, వెంకటరమణారెడ్డి సాంబయ్యను అక్కడి నుంచి తెచ్చి పులివెందులలోని విజయకుమార్‌రెడ్డి ఇంట్లో నిర్బంధించారు. అతడి వద్ద నుంచి బలవంతంగా వంద రూపాయల స్టాంప్ పేపర్‌లపై సంతకాలు చేయించుకుని వదిలిపెట్టారు. సాంబయ్యకు ఆరోగ్యం సరిగా లేక తన గ్రామానికి వెళ్లినా విజయకుమార్‌రెడ్డి బెదిరిస్తున్నట్లు తెలిపారు. దీంతో మానసిక క్షోభకు గురై మార్చి 1వ తేదీ పులివెందుల అర్బన్ పోలీస్‌స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. దీంతో విజయ్‌కుమార్‌రెడ్డి, వెంకటరమణారెడ్డి, అన్నారెడ్డి ప్రసాద్‌రెడ్డిలను అరెస్టు చేసి కిడ్నాప్‌కు ఉపయోగించిన స్కార్పియో, మూడు ప్రామిసరీ నోట్లు, వంద రూపాయల స్టాంప్ పేపర్‌లను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ వివరించారు. వీరిని కోర్టులో హాజరుపర్చగా 14 రోజుల రిమాండ్ విధించినట్లు తెలిపారు.

ఎన్నికల విధుల నుంచి వలంటీర్లను నిలువరించాలి

● హైకోర్టులో పిల్ వేసిన రాజంపేట వాసి

రాజంపేట, మార్చి 2 : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో సచివాలయం వలంటీర్లను విధుల్లో పాల్గొనకుండా నిలువరించాలని కోరుతూ షేక్ అబుబకర్ సిద్ధిక్ అనే యువకుడు హైకోర్టులో పిల్ దాఖలు చేశాడు. రాజంపేట పట్టణం బియస్ హాల్ సమీపంలో నివాసం ఉంటున్న అబుకర్ సిద్ధిక్ హైదరాబాదులో ఐఏఎస్ కోచింగ్ తీసుకుంటున్నాడు. రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికల విధానాలపై హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. ఆయన హైకోర్టులో దాఖలు చేసిన పిల్‌లో వచ్చే ఎన్నికల్లో వలంటీర్లను పోలింగ్ బూత్ ఏజెంట్లుగా వ్యవహరించకుండా అడ్డుకోవాలని ఆయన కోరారు. కేంద్ర ఎన్నికల సంఘం చీఫ్ ఎలక్షన్ అధికారి ఈ ఏడాది ఫిబ్రవరిలో జారీ చేసిన ఉత్తర్వులకు అనుగుణంగా వ్యవహరించేలా ఆదేశించాలని కోరారు. దీనికి సంబంధించి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, సాధారణ పరిపాలనా శాఖ ముఖ్య కార్యదర్శి, పంచాయతీరాజ్, పురపాలక, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శులు, వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, గ్రామ వార్డు సచివాలయ వలంటీర్ల శాఖ ముఖ్య కార్యదర్శి, కేంద్ర ఎన్నికల సంఘం చీఫ్ ఎలక్ట్రోల్ ఆఫీసర్, వైసీపీ అధ్యక్షుడు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, వ్యక్తిగత హోదాలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాద్‌రావులను ప్రతివాదులుగా పేర్కొంటూ పిల్ దాఖలు చేశారు.



WANTED
Sales man cum Driver (4 Wheeler) కావలెను. Nawab Agencies, Kadapa. Cont. Cell : 98493 10818
Ajc-1852550

10th,ఇంటర్,డిగ్రీ పాసయ్యే ఛాన్స్
చదువు మధ్యలో ఆపేసిన (లేదా) ఫెయిల్ అయిన వారికి 10th, ఇంటర్, డిగ్రీ పాసయ్యే ఛాన్స్ కలదు. కడప సెల్: 90105 01122.
Ajc-185028

WANTED
Require ITI Eectricians freshers & experience for Kurnool MNC company Salary 12000/- to 15000/- Accommodation free contact Lavakumar: 9966210410 & 9182063443
AJL-180377

న్యూరోకేర్
శిరీష న్యూరో కేర్ : మెదడు, వెన్నెముక & నరముల వైద్య నిపుణులు డా॥ సి. శిరీష రాణి, Consultant Neurologist, DM (Neurology), M.D. (General Medicine), MBBS, University Topper, Gold Medalist పక్షవాతం, మూర్ఛ/ఫిట్స్, మెడ నొప్పి, నడుమునొప్పి, తిమ్మిర్లు, మంటలు, నరముల సమస్య, కండరముల జబ్బులు, తల తిరగడం, మతిమరుపు, నిద్ర సమస్యలు, సంపూర్ణ అవగాహనతో వ్యాధి నిర్ధారణ - అధునాతన చికిత్స మా ప్రత్యేకత. డో.నెం. 10-13-493, రెడ్డి & రెడ్డి కాలనీ, విజయ డయాగ్నస్టిక్స్ వీధి, తిరుపతి. ఫోన్: 86886 63108.
AJT - 6101

WANTED
★ ఒమేగా హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను / పేషంట్స్ / పిల్లలను చూసుకొనుటకు ఇంటి పని వంట పని చేయుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనము. జీతం: 20k. Ph: 8977639662, 8977639663 AJH-14162

CHANGE OF NAME
I, Mahesh Naidu Kunapuri (Pass port No. M8402050) S/o Kunapuri Gangi Naidu, D.No. 4-158, Main Road, Veerapunayunipalli Village, kadapa Dist.. Changing my wife name from Swathi Kunapuri (old name) to VARRA SWATHI (new name) vide affidivate 02-03-2024 Advocate Notary Shaik Habibullah.
AJA-175454

యూనిట్ కార్యాలయం
9985411183
9985411189

UTI MUTUAL FUND
మహిళా దినోత్సవ శుభాకాంక్షలు. ప్రతి మహిళ ఆర్థికశక్తిగా ఎదిగి భారతదేశ ఆర్థికాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి. రూ. 3 లక్షలు 6 పతకాలు 180నెలలు. ఆ తరువాత చూస్తారు పత్రము నందు రూ. 40 లక్షలు అంతకన్న ఎక్కువ. ప్రతి నెల రూ. 12,000లు 6పథకాలు 180 నెలలు ఆ తరువాత పత్రము నందు చూస్తారు. రూ.78 లక్షలు అంతకన్న ఎక్కువ పాన్, ఆధార్, ఫోటో,చెక్‌తో AVS Chandra Reddy, MSc, MEd, AMFi, MFD, Kadapa - 98660 99827
Ajc-000

PASSPORT MISSING
I, Munagala Ankamma W/o Narasimhulu, R/o D.No. 6-1-242, Siva Nagar, Badvel Town, Post and Municipality, Gopavaram (M), YSR Kadapa (Dt.) A.P. have lost my passport bearing No. L3182479 while I was travelling my house to 4 roads. If anyone found please inform at the above address.
AJC-000

CHANGE OF NAME
KOTLURU SIDDAIAH (old name) S/o. KOTLURU SIDDAIAH, R/o D.No:- 8/1217, AGADI STREET, KADAPA, YSR DT., ANDHRA PRADESH, INDIA, do hereby change my name to SHAIK SALEEM (New Name), Henceforth then now I maybe called as SHAIK SALEEM (New Name).
AJC-000

బంగారం కొనబడును
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్ షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డు పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ. సంప్ర॥ 7382114647
AJA- 176967

CHANGE OF NAME
I Shaik Omar Shaik Jani Basha, S/o Shaik Jani Basha, residing at No.6/732, Janibashapuram, Rajampet, annamayya DT, A.P. I was changed my name as SHAIK OMAR
AJT - 6150

ఆంధ్రజ్యోతిలో ప్రకటనల కోసం సంప్రదించండి

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

సేవాభావమే ఎన్ఎస్ఎస్ ధ్యేయం



రాగిమానిపల్లెలో చెత్తాచెదారాలను ఏరివేస్తున్న జేఎన్టీయూ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

పులివెందుల రూరల్, మార్చి 2: విద్యార్థి దశనుంచే సేవాభావం కలిగి ఉండాలన్నదే ఎన్ఎస్ఎస్ ధ్యేయమని ప్రోగ్రాం ఆఫీసర్ ప్రొఫెసర్ శేషమహేశ్వరమ్మ అన్నారు. పులివెందుల జేఎన్టీయూ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు శనివారం మండలంలోని రాగిమానిపల్లె గ్రామంతో పాటు గంగమ్మచింతల ఆలయం వద్ద స్వచ్ఛత శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ శిబిరాల ద్వారా ప్రజలకు స్వచ్ఛతపై అవగాహన కల్పించడంతో పాటు తమ చుట్టు ఉన్న వారి ప్రగతి కోసం, పర్యావరణ పరిరక్షణకు విద్యార్థులు పాటుపడగలరన్నారు. అనంతరం చెత్తాచెదారాలు ఏరివేసి, మొక్కలకు నీరు పోశారు. వైస్ ప్రిన్సిపాల్ సూర్యనారాయణరెడ్డి, అధ్యాపకులు డాక్టర్ లోకేశ్వర్‌రెడ్డి, డాక్టర్ హుస్సేన్ బాష, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

అస్వస్థతకు గురైన వ్యక్తి రిమ్స్‌కు తరలింపు

వేంపల్లె, మార్చి 2: అస్వస్థకు గురైన వ్యక్తిని రిమ్స్‌కు తరలించినట్లు మానవతా అధ్యక్షుడు బాలాజీ తెలిపారు. మండలంలోని కుమ్మరాంపల్లె యానాది కాలనీకి చెందిన రమణయ్య అనే వ్యక్తి వేంపల్లె బస్టాండ్‌లో అస్వస్థతకు గురై శనివారం నుంచి వేంపల్లె బస్టాండ్‌లో ఉన్నాడు. ఈ విషయాన్ని చక్రాయపేట పీసీ రవి మానవతా అధ్యక్షుడు బాలాజీకి విషయాన్ని తెలియజేశారు. వెంటనే మానవత సభ్యులు రమణయ్యను వేంపల్లె ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్సకు కడప రిమ్స్‌కు రెఫర్ చేయగా చల్లా రామ అనే వ్యక్తి అతనికి సేవ చేసేందుకు వెళ్లినట్లు మానవతా అధ్యక్షుడు బాలాజీ తెలిపారు.

హామీలను అమలు చేయాలి



మాట్లాడుతున్న చెన్నారెడ్డి

కడప (ఎర్రముక్కపల్లె), మార్చి2 :దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి రాష్ట్రాభివృద్ధిలో ప్రజా ప్రతినిధులతో పాటు ప్రభుత్వ ఉద్యోగుల పాత్ర కీలకమైందని, అప్పటి నుంచి పనిచేసిన వారే ఇప్పటి పెన్షనర్స్ అని ప్రభుత్వం ఇచ్చిన హామీలు తక్షణం నెరవేర్చాలని పెన్షనర్స్ సంఘం జిల్లా అధ్యక్షుడు చెన్నారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం పెన్షనర్స్ సంఘం జిల్లా కార్యాలయంలో పెన్షనర్ల కార్యవర్గ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెన్షనర్లకు చిన్నచూపు చూడడం సమంజసం కాదన్నారు. పెన్షనర్ల హక్కులకు భంగం కలిగించడం చేస్తే రాష్ట్రాభివృద్ధి నిర్మాతలను అవమానించినట్లేనన్నారు. ఎన్నో ఉద్యమాల ద్వారా సాధించుకున్న హక్కులను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. వర్కింగ్ ప్రెసిడెంట్ నాగమునిరెడ్డి, నాయకులు శ్రీనివాసులు, బాలసుబ్రమణ్యం, శంకరయ్య, మల్లయ్య, సుభాన్, దేవరాజ్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇరువురికి గాయాలు



వేంపల్లె, మార్చి 2: వేంపల్లెలోని కడప రోడ్డు విద్యుత్ సబ్‌స్టేషన్ సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగింది. బైకు స్కిడ్ అయి కిందపడి ఇరువురికి గాయాలయ్యాయి. భార్గవ్, షేక్ అనే ఇద్దరు బైకులో వస్తుండగా ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి ప్రమాదవశాత్తు కిందపడగా భార్గవ్‌కు కాలువిరిగింది, షేక్‌కు తలపగిలింది. వేంపల్లెలో రోడ్ల విస్తరణ పనులు అస్తవ్యస్తంగా జరగడంతో మెటీరియల్ ఎక్కడపడితే అక్కడ ఇసుక, కంకర మట్టి ఇలా రోడ్లకు అడ్డంగా వేయడంతో ఇలాంటి ప్రమాదాలు తరచూ జరుగుతుంటాయని పలువురు అంటున్నారు. అధికారులు చేపట్టిన పనుల నిర్లక్ష్యంతోనే ఇలాంటి ప్రమాదాలు రోజు జరుగుతున్నాయని, ఇప్పటికైనా వాహనదారులకు ఇబ్బంది లేకుండా బాధ్యతగా పనులు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

పుస్తకావిష్కరణ

కడప (ఎర్రముక్కపల్లె), మార్చి 2: వైవీయూ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ రఘునాథరెడ్డి రచించిన నిర్వహణ సూత్రాలు పుస్తకాన్ని వైస్‌చాన్సలర్ చింతా సుధాకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైస్‌ఛాన్సలర్ మాట్లాడుతూ ప్రిన్సిపాల్‌గా పరిపాలనపరమైన బాధ్యతల్లో విరామం లేకుండా ఉన్నప్పటికీ పుస్తకాలు రాయడం ప్రశంసనీయమన్నారు. ఇప్పటి వరకు 13 పుస్తకాలను తన స్వీయ రచనలో తీసుకురావడం వల్ల బోధన, పరిశోధన పరమైన సుదీర్ఘ అనుభవాలు విద్యార్థులకు చేరుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. మేనేజ్‌మెంటు విద్యార్థుల అవసరాలకు తగ్గట్లు పుస్తకాన్ని తీసుకురావడం ప్రశంసనీయమని రిజిస్ట్రార్ వైపీ వెంకటసుబ్బయ్యకంట్రోలర్‌ఆఫ్‌ఎగ్జామినేషన్స్ ఈశ్వర్‌రెడ్డి, సైన్స్‌విభాగం డీన్ క్రిష్ణారెడ్డి అభినందించారు. రచయిత రఘునాథరెడ్డి స్పందిస్తూ బీఏ, బీకాం, బీబీయం రెండో సెమిస్టరు విద్యార్థుల కోసం ఈ పుస్తకం రాశామని హైదరాబాదు ప్రముఖ ఎస్ పబ్లిషర్స్ ముద్రించారన్నారు. పాలకమండలి సభ్యురాలు ప్రొఫెసరు చంద్రమతి శంకర్, ఎకనామిక్స్ విభాగాధిపతి ప్రొఫెసరు అనిత పాల్గొన్నారు.

జగన్‌ను ఇంటికి పంపేందుకు ప్రజలు సిద్ధం

● టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి



సూపర్ సిక్స్ పథకాల గురించి వివరిస్తున్న పుత్తా నరసింహారెడ్డి

కమలాపురం రూరల్, మార్చి 2 : ప్రజలను మోసగించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఇంటికి పంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి అన్నారు. శనివారం నగర పంచాయతీ పరిధిలోని పలు వార్డుల్లో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి చంద్రబాబు ప్రకటించిన సూపర్‌సిక్స్ పథకాలగురించి వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కమలాపురం మేజరు పంచాయతీని నగర పంచాయతీగా మార్చి పేద ప్రజలకు ఉపాధి పనులు లేకుండా చేశారని, ఇది చాలా దారుణమన్నారు. టీడీపీకి ఓటు వేసి గెలిపిస్తే చంద్రబాబు సీఎం అయిన వెంటనే మున్సిపాలిటీని మేజరు పంచాయతీగా మళ్లీ మారుస్తామన్నారు. వైసీపీ ప్రభుత్వం ఐదు సంవత్సరాల అధికారకాలంలో ఒక్క ఉద్యోగ అవకాశం కల్పించలేదన్నారు. పేదలకు అందాల్సిన ఒక్క పథకం కూడా ప్రవేశపెట్టలేదన్నారు. రాష్ట్ర ప్రజలు వైఎస్ బిడ్డగా జగన్ ఏదో చేస్తాడని చెప్పి ఓట్లు వేసి గెలిపిస్తే అందరినీ నమ్మించి మోసం చేశారన్నారు. రాబోవు ఎన్నికల్లో టీడీపీకి ఓటు వేసి చంద్రబాబును సీఎంను చేసుకోవాల్సిన అవసరం ఉందని, అప్పుడే ఈ రాష్ట్రం బాగుపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఖాదర్ బాషా, జంపాల నరసింహారెడ్డి, మండల కన్వీనరు రాఘవరెడ్డి, దివాకర్‌రెడ్డి, కంకరసుబ్బారెడ్డి, రామసుబ్బారెడ్డి, ధర్మారెడ్డి, వాసుదేవరెడ్డి, ఎల్లారెడ్డి, సుబ్బరయుడు, రామమునిరెడ్డి, బాబు, నరేంద్ర శంకర్‌యాదవ్, రవిశంకర్‌యాదవ్, దాది రామయ్య, నబీర సూల్. బాబ ఫకృద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

● టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు తిరుమలేశ్



మాట్లాడుతున్న టీఎన్ఎస్ఎఫ్ నాయకుడు తిరుమలేశ్

కడప (ఎర్రముక్కపల్లె), మార్చి 2: చంద్రబాబుతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బొజ్జ తిరుమలేశ్ తెలిపారు. శనివారం కడప నగరం టీడీపీ జిల్లా కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ విద్యార్థులకు మేనమామగా ఉంటానని హామీలిచ్చి అధికారంలోకి వచ్చాక జగన్‌రెడ్డి విద్యావ్యవస్థను నిర్వీర్యం చేసి విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేశారన్నారు. పూటకొక జీఓలు, తికమక నిర్ణయాలతో కేజీ నుంచి పీజీ వరకు విద్యార్థులు ఉపాధ్యాయుల జీవితాలతో చెలగాటమాడుతున్నారన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంటు అందించి ఉన్నత చదువులకు బాట వేసి విదేశీ విద్యతో విదేశాల్లో కూడా చదువుకునే సౌలభ్యం కల్పించారని గుర్తు చేశారు. ఇప్పుడు జగన్‌రెడ్డ ప్రభుత్వం జీఓ నెం.77 తీసుకువచ్చి ప్రైవేటు ఎయిడెడ్ కళాశాలల్లో పీజీ చదివే విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంటు పథకాన్ని ఎత్తేసి పేద బడుగు బలహీనవర్గాల విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేసిందన్నారు. డిగ్రీ చదివే విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంటు పథకానికి రాజకీయ రంగును రుద్దుకుని జగనన్న విద్యాదీవెనగా పేరు మార్చి ఒక్కసారిగా రావాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంటు నాలుగు విడతల్లో వేస్తానని చెప్పి సకాలంలో చెల్లించలేక కళాశాల యాజమాన్యాల చేత ఫీజులు చెల్లించాలని విద్యార్థులకు వత్తిడికి గురి చేస్తున్నారన్నారు. డిగ్రీ కళాశాల్లో మౌలిక వసతులు సరగా లేక అధ్యాపకుల కొరతతో సతమతమవుతున్నాయన్నారు. విద్యాలయాలకు నాడు-నేడు పథకం కింద రంగులు కొట్టి ఫోటోలు తీసుకుని ప్రచారార్భాటాలు చేసుకుంటున్నారని విమర్శించారు. రాష్ట్రంలో జగన్ చేస్తున్న అరాచక పాలనపై విద్యార్థులకు జరుగుత్ను అన్యాయాలపై విద్యార్థుల్లో చైతన్యం నింపి విద్యార్థి ఓటుతోనే జగన్‌ను గద్దె దించేందుకు టీఎన్ఎస్ఎఫ్ నిర్విరామంగా కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ నాయకులు అనిల్, విశ్వనాథ్, లోకేశ్, సమీర్, అక్షయకుమార్‌రెడ్డి, వై.రెడ్డిబాబు, అరుణ్ పాల్గొన్నారు.

కేఎస్ఆర్ఎం అధ్యాపకుడికి పీహెచ్‌డీ



పీహెచ్‌డీ పొందిన కె.పవన్‌కుమార్

సీకేదిన్నె, మార్చి 2: కేఎస్ఆర్ఎం ఇంజనీరింగ్ కళాశాల ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగం సహాయ ఆచార్యులు కె.పవన్‌కుమార్‌కు పీహెచ్‌డీ ప్రధానం చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ వీఎస్ఎస్ మూర్తి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడలోని కోనేరు లక్ష్మయ్య విశ్వవిద్యాలయంలో ఆచార్యులుగా పనిచేస్తున్న డాక్టర్ మచ్చా వేణుగోపాల్‌రావు పర్యవేక్షణలో చేసిన పరిశోధనకు గాను కోనేరు లక్ష్మయ్య విశ్వవిద్యాలయం పీహెచ్‌డీ ప్రదానం చేశారన్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పలు సెమినార్లు, వర్క్‌షాప్‌లు, కాన్ఫరెన్స్‌లలో పరిశోధన పత్రాలు సమర్పించారన్నారు. తమ కళాశాల అధ్యాపకుడు పీహెచ్‌డీ పొందడం పట్ల కళాశాల ఎండీ డాక్టర్ కందుల చంద్ర ఓబుళరెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ ప్రేమ్‌కుమార్, ఈసీఈ విభాగ అదిపతులు హేమలత, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందనలు తెలిపారు.

ఒత్తిడిని జయిస్తేనే లక్ష్యసాధన సాధ్యం

● విద్యార్థులకు మానసిక వైద్యుడు సందీప్ సూచన



విద్యార్థులకు బోధిస్తున్న మానసిక వైద్యుడు సందీప్

పులివెందుల రూరల్, మార్చి 2: సమయానికి నిద్రించడం, తెల్లవారుజామునే వ్యాయామం చేయడం ద్వారా మానసికంగా దృఢంగా ఉంటూ ఒత్తిడిని జయించవచ్చని మానసిక వైద్యుడు సందీప్ విద్యార్థులకు సూచించారు. శనివారం పట్టణంలోని జడ్పీ హైస్కూల్‌లో స్నేహిత అమృత హస్తం సేవా సమితి ఆధ్వర్యంలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సందీప్ మాట్లాడుతూ సమయాన్ని సద్వినియోగం చేసుకొని ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలన్నారు. అనంతరం జ్ఞాపకశక్తి పెంపునకు చేయాల్సిన వ్యాయామాలను వివరించారు. పాఠశాల ఇన్‌చార్జి హెచ్ఎం రామచంద్రారెడ్డి, సేవా సమితి అధ్యక్షుడు రాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'వేసవిలో నీటి కొరత రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోండి'



మాట్లాడుతున్న ఉప ముఖ్యమంత్రి అంజద్‌బాషా

కడప (ఎడ్యుకేషన్), మార్చి 2 :వేసవిలో నీటి కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి అంజద్‌బాషా, మేయర్ సురేష్‌బాబు తెలిపారు. శనివారం కడప నగరం కార్పొరేషన్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో కమిషనరు ప్రవీణ్‌చంద్ అధ్యక్షతన నీటి సమస్యపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవసరమైన చోట్ల బోర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. నీటి సమస్య ఉన్న ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయాలన్నారు. ప్రజలు నీటిని పొదుపగా వాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నగరంలో ఎక్కడా కూడా నీటి సమస్య తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. కమిషనర్ ప్రవీణ్‌చంద్ మాట్లాడుతూ వేసవిని దృష్టిలో ఉంచుకుని నీటి సరఫరాకు అన్ని ముందస్తు ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. ఉప ముఖ్యమంత్రి, మేయర్ సూచనలు, సలహాలు తూచా తప్పకుండా పాటిస్తామన్నారు.

జేసీఐ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థుల నాలుగో జాబితా విడుదల

కడప (మారుతీనగర్), మార్చి 2 : రానున్న ఎన్నికల్లో అన్ని అసెంబ్లీ స్థానాలకు పోటీ చేసే అభ్యర్థుల నాలుగో జాబితాను శనివారం ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు అవ్వారు మల్లికార్జున విడుదల చేశారు. అందులో భాగంగా గిద్దలూరు అసెంబ్లీ స్థానానికి సురేష్‌బాబు, కర్నూల్‌కు మూర్తుజావలి, చిత్తూరుకు వి. సురేష్, గంగాధర నెల్లూరుకు ఎం.మహేష్, నగరికి వినోద్‌కుమార్, పూతలపట్టు లోకేష్, అచంట అసెంబ్లీకి ఎ.సూర్య భాస్కర్‌రావు పోటీలో ఉన్నట్లు వివరించారు.

హసన్ నివాసం కూల్చివేత దారుణం

కడప (సెవెన్‌రోడ్స్), మార్చి 2: ఉత్తరాఖండ్‌లోని సిల్క్యారా టన్నెల్‌లో చిక్కుకున్న 41 మంది కార్మికులను రక్షించిన ర్యాట్ హోల్ మైనర్ల బృందానికి నాయకత్వం వహించిన వకీల్ హసన్, తన నివాసాన్ని ఢిల్లీ డెవలప్‌మెంటు అథారిటీ కూల్చివేయడాన్ని ఆప్‌కి ఆవాజ్ రాష్ట్ర కమిటి తీవ్రంగా ఖండిస్తుందని ఆప్‌కి ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి షేక్ మగ్బుల్‌బాషా ఆగ్రహం వ్యక్తం చేశారు. ర్యాట్ హోల్ మైనర్లతో అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన హసన్ మూడురోజుల క్రితం జాతీయ హీరోగా నిలిచాడన్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ సహా పలువురు ప్రముఖులు ఆనాడు అభినందనలతో ముంచెత్తారన్నారు. ఇప్పుడు ఇంటిని ఎందుకు కూల్చారో కారణం అడిగినా చెప్పలేదంటే బీజేపీ ప్రభుత్వానికి ముస్లింలంటే ఎంత గౌరవమో అర్థమవుతోందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇంటిని అదే స్థానంలో నిర్మించి ఇవ్వాలని వకీల్ సాబ్ ఉండడానికి ఇంటిని నిర్మాణం పూర్తయ్యేంత వరకు మొత్తంబాధ్యత ఢిల్లీ డెవలప్‌మెంటు అథారిటీ అధికారులే భరించాలన్నారు.

'కాంగ్రెస్ పార్టీతో ప్రత్యేక హోదా'

పులివెందుల టౌన్, మార్చి 2: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా వస్తుందని పులివెందుల నియోజకవర్గ ఇన్‌చార్జి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన కాంగ్రెస్ కార్యాలయంలో కాంగ్రెస్ హామీ ఇచ్చిందంటే చేస్తుంది అంతే అనే పోస్టర్లను విడుదల చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి పేద కుటుంబానికి రూ.5వేలు ఇందిరమ్మ అభయం పేరుతో పథకాన్ని అమలు చేయడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధికి ఉపయోగపడే పథకాలను రూపొందించారన్నారు.

రేపు టెంకాయల వేలం

సింహాద్రిపురం, మార్చి 2: మండలంలోని అంకాళమ్మ గూడూరులో వెలసిన అంకాళమ్మ దేవాలయం నందు ఈ నెల 4వ తేదీన సాయంత్రం 4.00 గంటలకు టెంకాయల వేలం పాట నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. గత ఏడు నిర్వహించిన వేలం పాట కాలం ఈ నెల 9వ తేదీతో గడువు ముగుస్తుంది. దీంతో మళ్లీ వేలం పాట నిర్వహిస్తామన్నారు. వేలం పాటలో పాల్గొనే వారు రూ.50 వేలు డిపాజిట్ చేయాల్సి ఉంటుందన్నారు. వేలం పాట పూర్తి వివరాల కొరకు 8247579716, 8919189323 సెల్ నెంబర్లకు సంప్రదించాలన్నారు.


ఎంపీగా పోటీ చేస్తా: కుంచెం

కమలాపురం రూరల్, మార్చి : వచ్చే ఎన్నికల్లో ఎంపీగా పోటీ చేస్తానని రాయలసీమ రాష్ట్ర సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కుంచెం వెంకటసుబ్బారెడ్డి తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో ఏపీ ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి వరకు అన్నిరకాలుగా రాయలసీమ వెనుకబడి ఉందన్నారు. రాయలసీమ రాష్ట్ర సమితి అభ్యర్థి విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.

బ్యాంకు నిర్మాణానికి భూమి పూజ

వీరపునాయునిపల్లె, మార్చి 2: మండల కేంద్రమైన వీరపునాయునిపల్లెలో శనివారం నూతనంగా నిర్మిస్తున్న ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు నిర్మాణానికి భూమి పూజ చేశారు. బ్యాంకు రీజనల్ మేనేజర్ పురుషోత్తంరెడ్డి, వీరపునాయునిపల్లె మేనేజర్ నరేష్‌లు పూజలు చేశారు. రూ.39.50లక్షలతో ఈ నిర్మాణం చేపట్టినట్లు వారు తెలిపారు.

సీజర్ మేనేజ్మెంట్ పక్కాగా అమలు చేయాలి



మాట్లాడుతున్న డీఆర్వో గంగాధర్ గౌడ్

కడప(కలెక్టరేట్), మార్చి 2: రానున్న సాధారణ అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల నిర్వహణలో ఎలక్షన్ సీజర్ మేనేజ్మెంట్ సిస్టమ్ (ఈఎస్ఎంఎస్)నిబంధనలు పక్కాగా అమలు చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్‌గౌడ్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని సభాభవన్‌లో త్వరలో జరగనున్న సాధారణ ఎన్నికల నిర్వహణ సన్నద్ధంలో భాగంగా ఎలక్షన్ సీజర్ మేనేజ్మెంట్ సిస్టమ్ అధికారులకు నిర్వహించిన శిక్షణా కార్యక్రానికి డీఆర్వో గంగాధర్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు నిష్పక్ష పాతంగా, నిర్భయంగా, పారదర్శకంగా నిర్వహించాలన్నారు. నిర్దేశించిన తేదీల్లో ఎన్నికల నిర్వహణపై పోలింగ్ అధికారులకు శిక్షణ ఇవ్వ నున్నట్లు తెలిపారు. ఎన్నికల విధుల్లో భాగంగా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ విధులను టాస్క్ ఫోర్సు అదికారులు పక్కాగా అమలు చేయాలన్నారు. ఓటర్లను మభ్యపెట్టే ఎలాంటి చర్యలైనా ఎంసీసీ నిబంధనల ఉల్లంఘన కింద పరిగణించాల్సి ఉంటుందన్నారు డబ్బు, లిక్కరు, చీరలు, ఇతర కానుకలు పంపిణీ జరగకుండా ఎంసీసీ నోడల్ అధికారుల నిఘా పెట్టాలన్నారు. అందుకు సంబంధించిన సామగ్రిని రవాణా జరగకుండా సీజ్ చేయాలన్నారు. ఎల్డీఎం దుర్గాప్రసాద్, డీఐఓ విజయకుమార్, టాస్క్ ఫోర్సు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీని గెలిపించండి : బీటెక్ రవి



వేంపల్లెలో టీడీపీకి ఓట్లు వేయాలని కోరుతున్న బీటెక్ రవి

వేంపల్లె, మార్చి 2: తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి గెలిపించాలని మాజీ ఎమ్మెల్సీ పులివెందుల టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీటెక్ రవి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. వేంపల్లెలోని బాలిశెట్టి వీధి, గరుగువీది, కాలేజీరోడ్డు ప్రాంతాల్లో శనివారం బాబు ష్యూరిటీ కార్యక్రమంలో భాగంగా బీటెక్ రవి, ఆయన సతీమణి లతారెడ్డి ఇంటింటికి వెళ్లి టీడీపీ-జనసేన మేనిఫెస్టో పత్రాలను పంపిణీ చేశారు. ప్రజలందరికి మేలు జరగాలంటే టీడీపీని ఆదరించాలని విన్నవించారు. బాబుతోనే రాష్ట్ర సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని ప్రజలకు తెలియజేశారు. టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

పోలీసు సిబ్బందికి వీక్లీ బెస్ట్ పర్ఫార్మెన్స్ అవార్డులు



వీక్లీ బెస్ట్ పెర్ఫార్మెన్స్ అవార్డులు అందిస్తున్న ఎస్పీ సిద్దార్థ కౌశల్

కడప (క్రైం), మార్చి 2 : పోలీసు సిబ్బందిని ప్రోత్సహించే క్రమంలో జిల్లా ఎస్పీ సిద్దార్థ కౌశల్ అత్యుత్తమ పనితీరు కనబరిచిన వారికి వీక్లీ బెస్ట్ పెర్ఫార్మెన్స్ అవార్డులను అందిస్తున్నారు. ఈ క్రమంలో శనివారం ముగ్గురు సివిల్, ఇద్దరు ఎస్‌బీ, ఒక ఎఆర్ సిబ్బందిని ఎంపిక చేసి నగదు రివార్డు, ప్రశంసా పత్రం అందించి ప్రత్యేకంగా అభినందించారు. బి.మఠం పోలీసుస్టేషన్ పరిధిలో పీసీ సి.శ్రీనివాసులు, ఈ.ఓబులయ్యలను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి వీక్లీ బెస్ట్ పెర్ఫార్మెన్స్ అవార్డులు అందించారు. అలాగే ప్రొద్దుటూరు పోలీసుస్టేషన్ పరిధిలో పీసీ టీవీ శివనాగిరెడ్డిని అభినందించారు. యాంటిరయాట్ డ్రిల్‌ను సిబ్బందికి తర్ఫీదు ఇవ్వడంలో కీలక పాత్ర పోషిస్తున్న ఎఆర్ కానిస్టేబుల్ జీవీ సుబ్బయ్యను, ఎన్‌ఫోర్స్‌మెంటు హెడ్‌కానిస్టేబుల్ రమణయ్య, వెంకటరెడ్డిలను అభినందించారు. సిబ్బంది ముందు ఇదే స్ఫూర్తితో పనిచేయాలని ఎస్పీ ఆకాంక్షించారు.

ప్రతి ఇంటి నుంచి టీడీపీకి ఓట్లు రావాలి

● రామనపల్లెలో బీసీ జిల్లా అధికార ప్రతినిధి సుబ్రమణ్యం ప్రచారం



రామనపల్లెలో టీడీపీకి ఓట్లు వేయాలని ప్రచారం చేస్తున్న వేల్పుల సుబ్రమణ్యం

చెన్నూరు, మార్చి 2 : మండల వ్యాప్తంగా తెలుగు దేశం పార్టీకి అత్యధికంగా మెజార్టీ రావాలని, ఇందు కోసం ప్రతి ఇంటి నుంచి టీడీపీకి ఓట్లు రావాలని ఆ పార్టీ బీసీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి వేల్పుల సుబ్రమణ్యం అన్నారు. మండలంలోని రామనపల్లెలో శనివారం ఇంటింటి ప్రచారంలో టీడీపీని గెలిపించాలంటూ కరపత్రాలు పంపిణీ చేశారు. అలాగే కమలాపురం నియోజకవర్గంలో పుత్తా నరసింహారెడ్డికి భారీ మెజార్టీ రావాలని ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును, నిజాయితీగా ఉన్న టీడీపీకి వేయాలన్నారు. గత టీడీపీ పాలనలో మండలంలో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసి మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిఇందన్నారు. ఇపుడు కూడా చంద్రబాబు తన మేనిఫెస్టెలో సూపర్‌సిక్స్ పథకాలు తెలిపారని ప్రతి ఇంటికీ అదుతాయన్నారు. త్వరలోమరింత మేనిఫెస్టో వస్తుందని, అది ఖచ్చితంగా ప్రతి కుటుంబానికి ఇవ్వడం జరుగుతుందన్నారు. అందుకే టీడీ పీని గెలిపించి రాష్ట్ర అబివృద్ధికి నిజాయితీకి పట్టం గట్టి మంచి పాలన అందుకోవాలని కోరారు. టీడీపీ నేతలు కత్తి లక్ష్మయ్య, విశ్వబ్రాహ్మణ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు షరాబు నరసింహాచారి, చంద్ర పాల్గొన్నారు.

ఆర్‌బీకేలలో ఈ క్రాప్ జాబితాల ప్రదర్శన



ఆర్‌బీకేలలో ఈ క్రాప్ జాబితాను ప్రదర్శిస్తున్న దృశ్యం

వల్లూరు, మార్చి 2: వల్లూరు మండలంలో 2023-24 రబీ కాలనీకి సంబంధించి ఈ క్రాప్ ముసాయిదా జాబితాను అన్ని రైతు భరోసా కేంద్రాల్లో ప్రదర్శించామని వల్లూరు మండల వ్యవసాయాధికారిణి సాయిజ్యోతి అన్నారు. వల్లూరు మండలంలో 12002 ఎకరాల్లో శెనగ, మినుము, నువ్వులు, వరి పంటలకు ఈ పంట నమోదు చేశారు. ఈ ముసాయిదా జాబితాను 1వ తేదీ నుంచి 3 వరకు అన్ని ఆర్‌బీకేలలో ప్రదర్శించామన్నారు. పంట సాగు చేసిన రైతులందరూ ఈ జాబితాను పరిశీలించాలని తెలిపారు. ఈ జాబితాలో రైతుల అభ్యంతరాల కోసం గ్రామస్థాయిలో గ్రామసభలు కూడా నిర్వహి స్తున్నామన్నారు. ఏవైనా అభ్యంతరాలు ఉంటే సంబంధిత వీఏఏ లేదా వీహెచ్‌పీకి రాతపూర్వకంగా ఇవ్వాల్సి ఉంటుం దన్నారు. అభ్యంతరాలను 5వ తేదీలోపు మండల స్థాయిలో పరిష్కరిస్తామన్నారు. 8న తుది ఈక్రాప్ జాబితాను అన్ని ఆర్‌బీకేలలో ప్రదర్శిస్తామన్నారు. రైతులు తుది ఈక్రాప్ జాబితా ఆధారంగానే పంట నష్టపరిహారం, పంటల బీమా వంటి సాయం పొందేందుకు అర్హులవుతారని తెలిపారు. ముసాయిదా జాబితాను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి మౌనిక, రైతులు పాల్గొన్నారు.

5లోపు రైతుల అభ్యంతరాలను పరిష్కరిస్తాం



గుర్రంపాడు రైతు భరోసా కేంద్రంలో రైతుల జాబితాను ప్రదర్శిస్తున్న వ్యవసాయాధికారిణి శ్రీదేవి

చెన్నూరు, మార్చి 2 : రైతుల అభ్యంతరాలను ఈనెల 5లోపు పరిష్కరిస్తామని వ్యవసాయాధికారిణి శ్రీదేవి తెలిపారు. శనివారం మండలంలోని తొమ్మిది రైతు భరోసా కేంద్రాల్లో రబీ సీజన్‌కు సంబంధించి ఈక్రాప్ చేయించుకున్న రైతుల వివరాలను చెన్నూరు, చిన్నమాచుపల్లె, గుర్రంపాడు గ్రామాల్లో ప్రదర్శించారు. అందులో రైతులకు సంబంధించి ఎలాంటి సమస్యలున్నా పరిష్కరిస్తామని తెలిపారు. సామాజిక తనిఖీ కోసం 2023-24 రబీ సీజన్‌లో ఈక్రాప్ చేసిన రైతుల వివరాలను ప్రదర్శించాం కాబట్టి వాటిని రైతులు సరిచూసుకుని అందులో ఏమైనా తప్పులుంటే అభ్యంతరాలుంటే 5లోపు తెలపాలని, వాటిని పరిష్కరించి తిరిగి 8న కొత్త జాబితా ప్రదర్శిస్తామన్నారు. కావున ప్రతి రైతూ రైతు భరోసా కేంద్రాల్లోని జాబితాలో తమ పేర్లు ఉన్నాయా, లేదా అని ఒక వేళ లేకుంటే అక్కడి వ్యవసాయ విస్తరణాధికారితో మాట్లాడి ఎందుకు లేవు, ఏం సమస్య ఉంది అనేవి చూసుకోవాలని, ఇందుకు సంబంధించి ఏమున్నా తెలపాలన్నారు. ప్రతి రైతుకు కేంద్ర ప్రభుత్వం ఈ రబీలో రైతు భరోసా అందిస్తుందని అందుకే ఈ జాబితాను ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంటు చరణ్, రామక్రిష్ణారెడ్డి పాల్గొన్నారు.

చిరుధాన్యాలు.. వాటి ఉపయోగాలపై

రేపు శిక్షణా శిబిరం

కడప (నాగరాజుపేట), మార్చి 2 : దాస్ ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో చిరుధాన్యాలు వాటి ఉపయోగాలు, వాటి ద్వారా తయారు చేసే రుచికరమైన వంటకాలపై ఈ నెల 4న సాయంత్రం 4గంటలకు శిక్షణా శిబిరం ఉంటుందని కృషి విజ్ఞాన కేంద్రం కడపకు చెందిన డాక్టర్ ప్రశాంతి, హోం సైంటిస్ట్ వారు తెలిపారు. సోమవారం సాయంత్రం 4గంటలకు ఎర్రముక్కపల్లెలోని పీఎఫ్ ఆఫీసు ఎదురుగా ఈ శిక్షణ కార్యక్రమం ఉంటుందన్నారు. డ్వాక్రా సంఘాలకు చెందిన మహిళలు శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతిరోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5గంటల వరకు తరగతులు ఉంటాయన్నారు.




వేపరాలలో కరపత్రాలను పంపిణీ చేస్తున్న టీడీపీ ఇన్‌చార్జ్ భూపేశ్‌రెడ్డి


ప్రొద్దుటూరు: అమృతనగర్‌లో ప్రచారం చేస్తున్న ప్రవీణ్‌రెడ్డి


కలసపాడు: ఇంటింటికీ కరపత్రాలు అందిస్తున్న నియోజకవర్గ ఎస్సీ సెల్ బాధ్యుడు ఎంబడి కిరణ్


వెల్లాల గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో మౌనికారెడ్డి తదితరులు

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి

మైలవరం, మార్చి 2: రానున్న ఎన్నికల్లో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడును గెలిపిస్తేనే రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని జమ్మలమడుగు టీడీపీ ఇన్‌చార్జ్ భూపేశ్‌రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని వేపరాల గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో బాగంగా ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ టీడీపీ మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే చేనేత కార్మికులను అన్ని విదాల ఆదుకుంటామన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాలంటే టీడీపీ ప్రభుత్వం రావాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ శివనాథరెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి, మాజీ సర్పంచ్ కొండయ్య, నాయకులు రంగనాయకులు, నరసింహారెడ్డి, పాములేటి, నారాయణ, బాస్కర్, రామయ్య, కొండారెడ్డి, సుబ్బరాయుడు, కిరణ్‌రాయల్, వెంకటేష్, ఉపేంద్ర, మునిశేఖర్, చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు: వైసీపీ దౌర్జన్యాలను టీడీపీ సమర్థవంతంగా ఎదుర్కొం టుందని, రాబోయే ఎన్నికల్లో వారిని ఓడించి, వారి అక్రమాలు అవి నీతిపై విచారణ జరిపి శ్రీకృష్ణ జన్మస్థానానికి పంపుతామని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ప్రవీణ్‌రెడ్డి తెలిపారు. శనివారం కొత్తపల్లె పంచాయతీ అమృత నగర్‌లో బాబు ష్యూరిటీ.. భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించి కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రొద్దుటూరు నియోజకవర్గ అబ్జర్వర్ ఏవీ ప్రసాద్ , మండల కన్వీనర్ బాబుల్ రెడ్డి, కడప పార్లమెంటు కార్యదర్శి ఆవుల దస్తగిరి ఆర్ఎంపీ ప్రసాద్, పాల సుబ్బరాయుడు, రమణారెడ్డి, మారుతీ , బొమ్మిశెట్టి చిన్న పొట్టి పాటి గంగాధర్ పాల్గొన్నారు.

కలసపాడు : ఆ రాజుపాలెం గ్రామ పంచాయతీ పరిధిలోని రాజుపాలెం, మల్లువారిపల్లె గ్రామాల్లో నియోజకవర్గ ఎస్సీ సెల్ బాధ్యుడు ఎంబడి కిరణ్ ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరిగి కరపత్రాలు అందించి టీడీపీకి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఎస్సీ సబ్ ప్లాన్ తీసివేసి ఎస్సీలకు తీరని అన్యాయం చేసిన ప్రస్తుత ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బాలయ్య, మాజీ సర్పంచ్ జార్జి, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి సత్యం, మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి జోజి, మండల ఎస్సీ సెల్ సలహాదారులు జేమ్స్, గ్రామస్తు లు కాంతారావు, యేషయా, కిట్టయ్య, జకరయ్య పాల్గొన్నారు.

రాజుపాలెం : మండల పరిధిలోని వెల్లాల గ్రామంలో శనివారం బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో ప్రొద్దుటూరు టీడీపీ ఇన్‌చార్జి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి సతీమణి మౌనికారెడ్డి పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి సైకిలు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాశినాయన: ఇటుకులపాడు గ్రామంలో బద్వేల్ టీడీపీ ఇంచార్జి బొజ్జా రోశన్న జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు బంగారు గుర్విరెడ్డి, మండల టీడీపీ అధ్యక్షుడు ఎం.రాజారెడ్డి బాబు ష్యూరిటీ .. భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రానున్న రోజుల్లో టీడీపీ అధికారంలోకి వస్తే అమలు చేయనున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ సైకిల్ గుర్తుకు ఓటేసి తెలుగుదేశం పార్టీని గెలిపించాలని వారు కోరారు. తెలుగు యువత అధ్యక్షుడు రవీంద్రారెడ్డి, విజయ్ కుమార్‌రెడ్డి, డి.క్రిష్టారెడ్డి, హోండా రవీంద్రారెడ్డి, అక్కిరమణారెడ్డి, ఓ.రోహిత్‌రెడ్డి, అడవి రాముడు, రామసుబ్బారెడ్డి, బూసి వెంకట సుబ్బయ్య, వెంగళరావు, మల్లయ్య, వల్లంపీరయ్య, ఉస్సేన్‌పీరా, పిచ్చయ్య, ఎక్కంటి నాయుడు, రవి శంకర్, గురయ్య, ఏసయ్య, తిరుపాల్ తదితరులు పాల్గొన్నారు.


కరపత్రాలు పంపిణీ చేస్తున్న బొజ్జారోశన్న

జ్యోతిబా పూలే పాఠశాలల్లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

జమ్మలమడుగు, మార్చి 2: మహాత్మా జ్యోతిరావుపూలే బీసీ బాలుర పాఠశాలలో 2024-25 విద్యాసంవత్సరానికిగాను 5వ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తులను కోరుతున్నట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ రామకృష్ణారెడ్డి తెలిపారు. బీసీ, ఈబీసీ, ఇతరులు 1.9.2013 నుంచి 31.8.2015 మధ్య జన్మించి ఉండాలన్నారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు 1.9.2011 నుండి 31.8.2015 మధ్య జన్మించి ఉండాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు లేదా సంరక్షకుడి వార్షిక ఆదాయం ఒక లక్ష రూపాయలకు మించరాదన్నారు. విద్యార్థులు సంబంధిత జిల్లాలోని ప్రభుత్వ లేదా గుర్తింపు పొందిన పాఠశాలలో రెండేళ్ల నుంచి చదువుతూ ఉండాలన్నారు. 2023-24 విద్యా సంవత్సరంలో 4వ తరగతి చదివి ఉండాలన్నారు. పై అర్హతలు పరిశీలించుకుని సంతృప్తి చెందిన తర్వాత విద్యార్థి ఫొటో, ప్రాథమిక వివరాలతో ఆన్‌లైన్‌లో రూ.100 చెల్లించి దరఖాస్తు చేసుకోవాలన్నారు. బీసీ బాలురు జమ్మలమడుగు, కమలాపురం, బాలికలు వనిపెంట, తొండూరు పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. 1.3.2024 నుంచి 31.3.2024 తేదీలోపు దరఖాస్తులు సమర్పించాలన్నారు. ఒకసారి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసిన తర్వాత మార్పులకు అవకాశం ఉండదన్నారు. ప్రవేశ పరీక్ష సమయం, తేదీ వివరాలు తెలియజేస్తామన్నారు.

PUBLIC NOTICE

Iam instructed by my client - Firm M/s Shriram Finance Ltd., Badvel Branch, Rep. by the Branch Manager to publish this notice as follows : Sri one **Kumara Pavani W/o Masthan,** R/o7-552, Mahaboob Nagar, Porumamilla Town, Mandal, Kadapa Dt has applied for loan by offering the below mentioned property as security. On scrutinizing the documents over the property, my client-Firm decided to great loan to the applicant name above. Hence if anybody has got any objection/ any right over the property and if any litigation is pending in the Court of Law over the property, it shall be brought to my client;s notice with documentary proof else, it will be proceed further in the matter. If any such objections received after 5 days they will not be taken into account. **Particulars of Property :** Kadapa District, Kadapa Registration District, Badvel Sub District, Porumamilla Mandal, Rangasamudram Village fields, Sy. No. 179/1, 196.44 Sq. Yards out of Ac. 0.46 cents out of Ac. 1.32 Cents **Boundaries :** East - Site sold to Mada Venkata Ramaiah on 09-01-2023, South - Land of Darapunanai Venkata Subbaiah, West - Site sold to Pandi Guru Mohan on 09-01-2023, North - 16 Feet width Road in Same Survey Number, **Measurements :** East - West - 34 Feet (10.36 Mtrs.) North - South - 52 Feet (15.84 Mtrs.) - totalling to 196.44 Sq. yards - with all easement rights.

P.RAJESWARA RAO
ADVOCATE, BADVEL.

లక్ష్మీనరసింహ స్వామికి ప్రత్యేక పూజలు

బద్వేలు రూరల్, మార్చి 2 : మున్సిపల్ పరిధిలోని వల్లెరవారిపల్లెలోని లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో మాఘమాసం నాలుగవ శనివారాన్ని పురస్కరించుకుని స్వామి అమ్మవార్లకు ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. పట్టణ గ్రామీణ ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/s Shriram finance ltd Proddatur branch issues the following notice to the general public. My client intend to grant loan to **Sri R.Venkata Siva Prasad Reddy S/o Rama Sidda Reddy** residing at Housing Bearing Hno:1-23 Nallacheruvupalli Vi, Vemula M Kadapa dist by mortgage. As such if anyone has any claims, objections charges or mortgages sale agreements, court attachments court disputes etc, shall be informed to the address mentioned below in within 5days from the date of this notice ,other wise matter objections will not bind on my client not bind on my client in the regard. **SCHEDULE -1 : SCHEDULE OF THE PROPERTIES:-** Kadapa Dt. Proddaturu Registration Dt. Kamalapuram Sub-Dt Yerragunta Mandal Yeragunta Nagara Panchyathi and Village Accounts Ward No:02 Kranthi Nagar Sy No 649 out of Extent Ac 3.73 Cents Plot No :10 site Measuring east to west on nothen side 45.6 ft 13.9mts East to West on southern side 44.6ft or 13.6mts north to south on both side 57.6 ft or 17.5 mts includingroad total an extent of 290.4 sq yards Bounded on : **BOUNDARIES:** EAST:PlotNo :9 site, WEST: Plot No:11 site, NORTH :Plot No :5 site, SOUTH :8ft wide Road, **SCHEDULE- II : ITEM-1:** Kadapa Dt, Proddaturu Registration Dt, Kamalapuram Sub-Dt. Yeragunta Mandal Yeragunta Nagara Panchyathi and Vilege Accounts Ward No:02 Kranthi Nagar Sy No:649 out of Extent Ac 3.73 Cents Plot No :12 site Measuring East to West on Northen Side 45.9 ft 13.95 mts East to West on Southern side 55.4ft or 16.875 mts including 6 feets wide road total an extent of 0.05 Cents and 819 links or 281.6 sq yards Bounded on **BOUNDARIES :** EAST :Plot No :3 site,WEST: Item No :03 site, NORTH: 12 ft wide Road, SOUTH : Plot No :13 site. **ITEM II :** Kadapa Dt. Proddaturu Registration Dt. Kamalapuram Sub-Dt. Yeragunta Mandal Yeragunta Nagara Panchyathi and Village Accounts Ward No:02 Kranthi Nagar Sy No:649 out of Extent Ac 3.73 Cents Plot No :13 & 14 site Measuring east to west 60.7 ft 18.5mts North to South 57.6fts or 17.5mts Including 6 feets side 55.4ft or 16.875 mts including 6 feets wide road total an extent of 0.08 Cents or 387.2 sq yards Bounded on : **BOUNDARIES :** EAST :Site of Siva Reddy, WEST :Road, NORTH : Item No 1&3 Sites, SOUTH: 18ft wide joint Road, Kadapa Dt. Proddaturu Registration Dt. Kamalapuram Sub-Dt Yeragunta Mandal Yeragunta Nagara Panchyathi and Village Accounts Ward No:02 Kranthi Nagar Sy No:649 out of Extent Ac 3.73 [illegible]

G. PARAMESWARA KUMAR
ADVOCATE, PRODDATUR



వైసీపీకి ప్రచారం వలంటీర్ల బాధ్యతా?

● ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తాం ● టీడీపీ కడప పార్లమెంటు కార్యదర్శి కోట శ్రీదేవి

ప్రొద్దుటూరు మార్చి 2 : వలంటీర్ల బాధ్యత వైసీపీకి ప్రచారం చేయడమా లేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందజేయడమా తేల్చిచెప్పాలని టీడీపీ కడప పార్లమెంటు కార్యదర్శి కోట శ్రీదేవి ప్రశ్నించారు. శనివారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ టీడీపీకి ఓటు వేస్తే సంక్షేమ పథకాలు రావని, వైసీపీకి ఓటు వేయాలని వలంటీర్లు చెబుతున్నారని 6వ వార్డు ప్రజలు ప్రవీణ్‌రెడ్డి దృష్టికి తెచ్చారన్నారు. అందుకు స్పందించిన వలంటీర్ల తప్పుడు ప్రచారం నమ్మవద్దని, అలా ప్రచారం చేసే వలంటీర్ల తోలు తీస్తామని.. జైలుకు పంపుతామని హెచ్చరించారన్నారు. వైసీపీ కార్యకర్తలుగా పనిచేసే వలంటీర్లకు మాత్రమే ఈ వ్యాఖ్యలు వర్తిస్తాయి తప్ప అందరికీ కాదన్నారు. ఈ ప్రసంగంలో ఎక్కడా మహిళా వలంటీర్లను కించపరచకున్నా వలంటీర్ ముసుగులో వున్న రజియా అనే వైసీపీ కార్యకర్త అసభ్యకరంగా మాట్లాడటమేకాకుండా, దూషిస్తోందన్నారు. బంగారురెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న రజియా వైసీపీ కార్యకర్త తప్ప వలంటీర్ కాదన్నారు. ఆమెపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు. ప్రవీణ్‌రెడ్డి సతీమణి డ్వాక్రాలో ఉందంటూ, ఆమె ఆసరా డబ్బులు తీసుకుందన్న తప్పుడు ఆరోపణలపై ఫిర్యాదు చేస్తామన్నారు. ప్రవీణ్ ఆయన కుటుంబ సభ్యుల గురించి మాట్లాడించడం వెనుక ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్ రెడ్డి, బంగారు రెడ్డి ఉన్నారని ప్రజలకు తెలుసన్నారు. టీడీపీ నాయకురాలు భానుమతి మాట్లాడుతూ వలంటీర్ల మీద రాష్ట్ర వ్యాప్తంగా కోకొల్లలుగా ఆరోపణలున్నాయన్నారు. ప్రజలు చెల్లించే సొమ్ముతో వేతనాలు తీసుకుంటూ సేవలు చేస్తున్నట్లు డబ్బా కొట్టుకుంటున్నారన్నారు. నిరుద్యోగ వైసీపీ కార్యకర్తలందరికీ ప్రజాధనం చెల్లించి పార్టీ సేవలు చేయించుకోవడం ప్రజలకు తెలియదనుకుంటున్నారా అని ప్రశ్నించారు. పల్లా లక్ష్మీదేవి ,రామేశ్వరం లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టీడీపీ పార్లమెంటు కార్యదర్శి కోటా శ్రీదేవి

కలెక్టర్ కరుణించినా.. అధికారుల అలసత్వం

● ఆన్‌లైన్‌లో భూమి వివరాల నమోదుకు ఏడాదికి పైగా ప్రదక్షిణలు ● ఇద్దరు రైతుల ఆవేదన

పోరుమామిళ్ల, మార్చి 2 : సమస్యలు పరిష్కరించాలని కలెక్టరు ఆదేశాలు జారీ చేసినా రెవెన్యూ అధికారులు అలసత్వం కారణంగా దాదాపు ఏడాదికి పైగా రెవెన్యూ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నామంటున్నారు కమ్మవారిపల్లెకు చెందిన పునుగుపాటి పెద్ద వెంకటసుబ్బయ్య, నడిపి వెంకటసుబ్బయ్య. పోరుమామిళ్ల మండలంలోని రంగసముద్రం రెవెన్యూ సర్వే నెం.431లో ని 5.41 ఎకరాల భూమి వారికి వారసత్వంగా సంక్రమించింది. ఆర్ఎస్ఆర్‌లో చుక్కల భూమి గా ఉండడంతో దానిని తొలగించడానికి కలెక్టరుకు దరఖాస్తు చేసుకున్నారు. వారి డాక్యుమెంట్లు పరిశీలించిన కలెక్టరు 2022 మార్చి 11న చుక్కల భూమి నుంచి తొలగించాలని ఉత్తర్వులు జారీ చేశారు. 431/1 సర్వే నెంబరులోని 3.18 సెంట్లు పునుగుపాటి నడిపి వెంకటసుబ్బయ్యకు, 431/2లోని 50 సెంట్లు 431/3లో 1.63 సెంట్ల భూమిని పునుగుపాటి పెద వెంకటసుబ్బయ్య పేరున సబ్ డివిజను కూడా అయింది. ఆ భూమి వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలంటూ అప్పటి నుండి రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. ఈ విషయం కూడా కలెక్టరుకు విన్నవించుకున్నా ఫలితం లేకుండా పోయిందని రైతులు వాపోతున్నారు.

జగనన్నకు చెబుదాం అనే కార్యక్రమంలో కూడా దరఖాస్తు చేసుకు న్నా ఫలితం లేకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. ఈ విషయమై తహసీల్దారు శిరీషాను వివరణ కోరగా ఆ విషయం ఇంకా తన దృష్టికి రాలేదని, తన దృష్టికి వస్తే పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

అర్హులైన పేదలకు ఇంటి స్థలాలు కేటాయించాలి

బద్వేలు, మార్చి 2: అర్హులైన ప్రతి పేదవాడికి 2 సెంట్ల స్థలం కేటాయించాలని గ్రేటర్ రాయలసీమ అభివృద్ధి ఫోరం రాష్ట్ర కన్వీనర్ ఆంజనేయులు తెలిపారు. 1624 సర్వే నెంబరును జగనన్న కాలనీకి కేటాయించాలని, ఆ సర్వే నెంబరులో కంప చెట్లను తొలగించి హద్దులు ఏర్పరిచినట్లు ఆయన తెలిపారు. సోమశిల, తెలుగుగంగ ముంపు ప్రాంతాల ప్రజలు వలస రావడంతో బద్వేలులో జనాబా పెరిగిందని, దానికితోడు కబ్జాలు కూడా పెరిగాయన్నారు. ప్రభుత్వ భూములు కబ్జాకు గురవుతున్నా బద్వేలు, గోపవరం తహసీల్దార్లు పట్టించుకోవడం లేదన్నారు. గోవిందయ్య మఠం వద్ద ఉన్న 1977/3 సర్వే నెంబరులో ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డును తీసేయడం ఏమిటని ప్రశ్నించారు. గోపవరం తహసీల్దారు కార్యాలయం వెనుక ఉన్న ప్రభుత్వ భూమిని జగనన్న కాలనీకి కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ రాయలసీమ అభివృద్ధి ఫోరం అధ్యక్ష, కార్యదర్శులు చంద్రశేఖర్, జకరయ్య, జయపాల్, రామరాజు, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఆంజనేయులు

స్టూడెంట్ మేనిఫెస్టో పోస్టరు విడుదల

పోరుమామిళ్ల, మార్చి 2 : ఈ నెల 5న తిరుపతిలో జరగబోయే స్టూడెంట్ మేనిఫెస్టోకు సంబంధించిన పోస్టరును ఆ సంఘం జిల్లా కన్వీనరు అభిలాష్ శనివారం పోరు మామిళ్లలోని వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో విడుదల చేశారు. .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తుల ఊబిలో చిక్కుకుందన్నారు. ఒక్క ప్రభుత్వం కూడా విద్యారంగాన్ని పటిష్ఠం చేసేందుకు చర్యలు తీసుకోలేదన్నారు. విద్యారంగానికి 30 శాతం బడ్జెట్ కేటాయించాల్సి ఉండగా 5 శాతం కేటాయిస్తూ ప్రభుత్వం గాలికి వదిలేసిందన్నారు. ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు ప్రసాద్, నగర కార్యదర్శి ఆలీబాషా, అబ్దుల్ విద్యార్థులు పాల్గొన్నారు.



ఆత్మవిశ్వాసం, మనోధైర్యం విజయానికి పునాది

కలసపాడు, మార్చి 2 : ఆత్మ విశ్వాసం, మనోధైర్యం విజయానికి పునాది అని జిల్లా సమగ్ర శిక్ష పథక అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శనివారం కాశినాయన, కలసపాడు కస్తూర్బాగాంధీ విద్యాలయాన్ని సందర్శించారు. పదో తరగతి పబ్లిక్ పరీక్షలు రాసే విద్యార్థులతో సమావేశమయ్యారుజ ఈ సందర్భంగా మాట్లాడుతూ మోటివేషనల్ క్లాసెస్ ద్వారా మనోధైర్యం, ఆత్మవిశ్వాసం కలిగిస్తున్నామని నిజ జీవితంలో విద్యార్థులు రాణించాలంటే మార్కులే ప్రామాణికం కాదన్నారు. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యం పెట్టుకుని ప్రయత్నం చేయాలన్నారు. ప్రతి విద్యార్థి మూడులక్ష్యాలు నిర్దేశించుకోవాలని మొదటి లక్ష్యంగా మీరు నివాసం ఉండే గ్రామానికి ఆ గ్రామంలో ఉండే ప్రజలకు మీ తల్లిదండ్రులకు మీ పాఠశాలకు పాఠశాలల్లో ఉండే ఉపాధ్యాయులకు మీ ద్వారా మంచి పేరు ప్రతిష్టలు రావాలని.. రెండో లక్ష్యం ఉన్నత లక్ష్యం చేరుకున్న తరువాత మీరు చదివే పాఠశాలకు మీరే చీఫ్ గెస్ట్‌గా విచ్చేసి ప్రసంగించాలన్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ డిప్యూటీ డీఎంహెచ్‌వో మార్కారెడ్డి, సెక్టోరియల్ అధికారి దశరథరామిరెడ్డి, ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నాయకులు రమణారెడ్డి, ఉపాధ్యాయులు పిట్టిగుంట రమణారెడ్డి మరియు ప్రిన్సిపాల్ జేబి సరోజా, విద్యార్థులు పాల్గొన్నారు.

పోలీసుస్టేషన్‌పై అవగాహన

పోరుమామిళ్ల, మార్చి 2 : పట్టణంలోని ఓ ప్రైవేటు స్కూలులో ఏఎస్ఐ రాజశేఖర్‌రెడ్డి విద్యార్థులకు పోలీసుస్టేషన్‌లో లాకప్, రికార్డులు, ఆయుధాల గది గురించి వివరించారు. శనివారం ఆయన పోరుమామిళ్లలోని ఓ ప్రైవేటు పాఠశాల విద్యార్థులకు పోలీసుస్టేషన్‌లో ఎలా ఫిర్యాదు చేయాలి, స్టేషన్‌లో ఎంత మంది ఉంటారు. విద్యార్థులు ఏ విధంగా ఉండాలనే అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు ఉపాధ్యా యులను గౌరవించాలని, తోటి విద్యార్థులతో స్నేహభావంతో ఉండాలన్నారు. చదువులో ముందుండాలంటే ఎప్పటి పాఠాలు అప్పుడు బాగా చదువుకోవాలన్నారు.

రాష్ట్రాన్ని అడ్డగోలుగా దోచేశారు : పుట్టా

మైదుకూరు రూరల్ మార్చి 2: ఇసుక అక్రమ రవాణా, మైనింగ్, భూ ఆక్రమణలతో వైసీపీ నేతలు రాష్ట్రాన్ని అడ్డగోలుగా దోచేశారని మైదుకూరు టీడీపీ అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ అన్నారు. శనివారం మండలంలోని గళ్లవాండ్లపల్లెలో వైసీపీకి చెందిన 30 కుటుంబాలు ఆయన సమక్షంలో టీడీపీలో చేరాయి. పుట్టా సుధాకర్‌యాదవ్ గ్రామం లోకి రాగానే గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో పుట్టా మాట్లాడుతూ రెండు దఫాలు ఎన్నికల్లో పోటీ చేసి ఓటమిపాలయ్యానని, ఈ సారి అవకాశం ఇస్తే నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. టీడీపీలోకి చేరిన వారిలో గంగిరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, రాజారెడ్డి, లక్కిపాలబ్బి, లక్కి సుబ్బారాయుడు, తిరుపతయ్య, చంద్రబాబు, నాగరాజు తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు ముద్దంభీమయ్య, జనసేన ఇన్‌చార్జి మల్లోత్రా, రామచంద్రనాయుడు, కొండబాస్కర్‌రెడ్డి, ఓబుల్‌రెడ్డి, నాగమోహన్, మధు, సుబ్బారెడ్డి, నేట్లపల్లి సుబ్బ రాయు డు, లక్ష్మినారాయణరెడ్డి, ఉమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.


పుట్టా సమక్షంలో తెలుగుదేశం తీర్థం పుచ్చుకొన్న వైసీపీ నాయకులు

ప్రజాగళం వేదిక కోసం స్థలాల పరిశీలన

మైదుకూరు: టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఈనెల 6న మైదుకూరు లో నిర్వహించనున్న ప్రజాగళం కార్యక్రమానికి స్థలాలను టీడీపీ అభ్యర్థి పుట్టా సుధాకర్‌యాదవ్ శనివారం పరిశీలించారు. స్థానిక నాయకులతో కలసి ఆయన నంద్యాల రోడ్డులో నిర్మాణంలో ఉన్న అపార్ట్‌మెంట్ స్థలంతో పాటు స్థానిక కడప రోడ్డులోని మేథా డిఫెన్స్ అకాడమీకి చెందిన క్రీడా మైదానాన్ని పరిశీలించారు. బహిరంగ సభలు నిర్వహించే స్థలాలపై చంద్రబాబు భద్రతా విభాగానికి తెలియజేయనున్నట్లు సుధాకర్‌యాదవ్ తెలిపారు. కాగా ఈ ప్రజాగళం కార్యక్రమానికి మైదుకూరు, బద్వేలు, ప్రొద్దుటూరు, జమ్మలమడుగు నియోజకవర్గాలకు చెందిన వారందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ఎమ్మెల్యే నోరు అదుపులో పెట్టుకోవాలి

ప్రొద్దుటూరు టౌన్, మార్చి 2:ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని, లేదంటే జనసేన కార్యకర్తల ఆగ్రహాన్ని చవిచూడాల్సి వస్తుందని జనసేన పార్టీ నాయకుడు మాదాసు మురళి హెచ్చరించారు. శనివారం ఎమ్మెల్యే రాచమల్లు ప్రచారంలో భాగంగా జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్‌కల్యాణ్‌పై అన్‌పార్లమెంటరీ పదాలతో విమర్శించడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సింహాద్రి లక్ష్మీనరసింహస్వామి దర్శనానికి వెళ్లిన ఆయన ఫోన్ ద్వారా పవన్‌కల్యాణ్‌పై ఎమ్మెల్యే వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఒక పార్టీ అధ్యక్షుడిని కొవ్వు, మదం వంటి పదాలతో ఎమ్మెల్యే విమర్శించడం ఆయన రాజకీయ అపరిపక్వతకు నిదర్శనమన్నారు. టీడీపీ, జనసేన కూటమికి వస్తున్న ప్రజాదరణను ఓర్వలేకనే పవన్‌కల్యాణ్‌ను విమర్శిస్తున్నారన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే దిగజారుడు మాటలకు స్వస్తి పలకాలని కోరారు.

ముక్తిరామలింగేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి కృషి

ప్రొద్దుటూరు టౌన్, మార్చి 2: రామేశ్వరంలోని ముక్తిరామలింగేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని ఆలయ చైర్మన్ మార్తల రాజారెడ్డి తెలిపారు. శనివారం ఆలయ కమిటీ సభ్యులు ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముక్తిరామలింగేశ్వర, హనుమత్ లింగేశ్వరస్వామి ఆలయాల అభివృద్ధికి దాతలు తగిన సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఆలయ చైర్మన్‌గా రాజారెడ్డి, సభ్యులుగా ఎస్.శ్రీనివాసులు, కామిశెట్టి సుప్రియ, నల్లపోతుల కాత్య, ఎల్లనూరు జ్యోత్స్న, ఎం.తులశమ్మ, ఎక్స్‌అఫిషియో మెంబర్స్‌గా బి.రాజశేఖర్ శర్మ ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వెంకటేశ్వరస్వామి ఆలయపాలకమండలి ప్రమాణ స్వీకారం

బద్వేలు టౌన్, మార్చి 2 : స్థానిక నెల్లూరురోడ్డులోని శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం ధర్మకర్తల మండలి సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. రాజంపేట దేవదాయశాఖ ఇన్‌స్పెక్టరు శివయ్య వారితో ప్రమాణం చేయించారు. ఆలయ చైర్మన్‌గా బి.వెంకట్రామిరెడ్డి, సభ్యులుగా వెంకటనారాయణరెడ్డి, శ్రీధర్, జి.మల్లేశ్వరి, సుభద్రమ్మ, సరస్వతి, వరలక్ష్మి, రమేష్ ప్రమాణ స్వీకారం నిర్వహించారు. ఈ సందర్భంగా శివయ్య మాట్లాడుతూ నూతనంగా పాలక మండలి సభ్యులు ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.

రామసేవకుల శోభాయాత్ర

ప్రొద్దుటూరు టౌన్, మార్చి 2: అయోధ్యలో బాలరాముడి విగ్రహం ప్రతిష్ఠించి మండల దీక్ష పూర్తయిన సందర్భంగా విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో రామ సేవకులు శోభాయాత్ర నిర్వహించారు. శనివారం ఉదయం శివాలయం సెంటర్ నుంచుట మైదుకూరు రోడ్డు మీదుగా టుటౌన్ పోలీసు స్టేషన్ సమీపంలోని అభయ ఆంజనేయస్వామి ఆలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆలయంలో పూజలు చేశారు. ఈ సందర్భంగా వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు నాగార్జున మాట్లాడుతూ అయోధ్యలో రాముడి విగ్రహ ప్రతిష్ఠ జరిగి 40 రోజులు పూర్తయిన సందర్భంగా రామ సేవకుల శోభాయాత్ర నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జునరావు, నాగమునిరెడ్డి, మార్కెండేయ, మురళి, లక్ష్మినారాయణ, తదితరులు పాల్గొన్నారు.


ర్యాలీ నిర్వహిస్తున్న రామ సేవకులు

పల్స్‌పోలియో విజయవంతం చేయాలి

చాపాడు, మార్చి 2: ఈనెల 3న ఆదివారం జరిగే పల్స్‌పోలియో కార్యక్రమాన్ని ప్రజలు, అధికారులు విజయవంతం చేయాలని డాక్టర్ రాజేష్‌కుమార్ కోరారు. మొత్తం 15 గ్రామ సచివాలయాల్లో ఐదేళ్లలోపు చిన్నారులకు వ్యాక్సిన్ వేస్తున్నట్లు చెప్పారు. ఇందుకు 45 బూతులు, 108 మంది సిబ్బందిని ఏర్పాటు చేశామన్నారు. మొత్తం 2,980 మంది చిన్నారులకు పల్స్‌పోలియో చుక్కలు వేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. 4, 5 తేదీల్లో కూడా ఇళ్ల వద్దకు వచ్చి చిన్నారులకు చుక్కలు వేస్తామన్నారు. ఇందుకు తల్లిదండ్రులు సహకరించి వారి పిల్లలకు చుక్కలు వేయించుకోవాలన్నారు.


ఖాజీపేట: వైద్యాధికారి ఎస్.ముబీన్ ఆధ్వర్యంలో బాలికల ఉన్నత పాఠశాలలో పల్స్‌పోలియోర్యాలీ నిర్వహించారు. ఎంపీహెచ్‌ఈవో పెంచలరెడ్డి, నాగభూషణం, ఆశా నోడల్ ఆఫీసర్ అరుణకుమారి, సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు : ఊటుకూరు వీరయ్య బాలుర పాఠశాల నుంచి గాంధీరోడ్డు వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నజీర్ మాట్లాడుతూ, ప్రొద్దుటూరు 102 కేంద్రాల్లో పోలియో చుక్కలు వేస్తారన్నారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటేశ్వర్లు, ఏఎన్ఎం రాధాదేవి, రాజేశ్వరి, ఆశ కార్యకర్త విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


ప్రొద్దుటూరులో ర్యాలీలో పాల్గొన్న వైద్యసిబ్బంది

ఎన్నికల విధులపై శిక్షణ

జమ్మలమడుగు, మార్చి 2: జమ్మలమడుగు ఆర్డీవో కార్యాలయ సభాభవనంలో శనివారం నియోజకవర్గానికి సంబంధించిన అధికారులకు ఎన్నికల విధులపై శిక్షణ తరగతులు నిర్వహించారు. జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన సెక్టోరియల్ ఆఫీసర్లు, తహసీల్దార్లు, బూత్‌స్థాయి అధికారులు, సూపర్‌వైజర్లకు మాస్టర్ ట్రైనింగ్ ఇచ్చారు. ఎక్కడ సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎన్నికల సమయంలో నిర్వహించవలసిన విధులు, నిబంధనలపై ఆర్డీవో శ్రీనివాసులు వివరించారు.


శిక్షణ తరగతులకు హాజరైన ఉద్యోగులు

పేదలకు న్యాయం చేసేందుకు ఎంపీజే కృషి

ప్రొద్దుటూరు ,మార్చి 2 : సమాజంలోని పేదల హక్కుల కోసం మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ (ఎంపీజే) సంస్థ పనిచేస్తుందని మన ప్రజా సేవా సమితి అధ్యక్షుడు ఎండీ అయూబ్‌ఖాన్ తెలిపారు. శనివారం స్థానిక పట్టణంలోని సైదా వీధిలోని మన ప్రజా సేవాసమితి కార్యాలయంలో ఎంపీజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సలీంను హ్యూమన్‌రైట్స్ కౌన్సిల్ రాష్ట్ర సహాయకార్యదర్శి కరుణాకర్ శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా మానవ హక్కుల పరిరక్షణ కోసం ఎంపీజే కృషిచేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీజే జిల్లా అధ్యక్షుడు జాకీర్ పట్టణ అధ్యక్షుడు హుస్సేన్‌బాషా కార్యదర్శి అస్లం ఎంపీఎస్ఎస్ మహేష్ అల్లా బకాష్ రఫీ సత్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో ప్రాణ ప్రతిష్ఠ

బద్వేలు, మార్చి 2: పట్టణంలోని అమ్మవారిశాల వీధిలో సత్యమ్మ, లక్ష్మీదేవి, ఆంజనేయస్వామి, పోతురాజు ఉత్సవ విగ్రహాలకు శనివారంఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ప్రాణ ప్రతిష్ఠ చేశారు. ఈ సందర్భంగా పూజలు, హోమాలు నిర్వహించారు.